కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం 11 సెప్టెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 159, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

చాకలి ఐలమ్మకు కేసీఆర్ నివాళి

హైదరాబాద్ సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్) తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ మహిళాశక్తికి, ..మిగతా 2లో



విద్యుత్ ఉద్యోగుల విరాళం పది కోట్లు

2

మంత్రి గొట్టిపాటితో కలసి చంద్రబాబుకు చెక్కు అందచేత

ఆదాయమంతా... అప్పుల పాలవుతుంది

దేశంలోనే యంగెస్ట్ స్టేట్‌ను ఫ్యూచర్ స్టేట్‌గా అభివృద్ధి చేస్తున్నాం

- ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.6.85 లక్షల కోట్లకు చేరిన రుణ భారం
- రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలి
- రాష్ట్రాల పన్నుల వాటాను 41 నుంచి 50శాతానికి పెంచాలి
- ఆదాయంలో అధిక భాగం రుణాలకే చెల్లించాల్సి వస్తుంది
- ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది
- వడ్డీ చెల్లింపులు నిర్వహించక పోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం పడుతుంది
- తెలంగాణను ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతాము
- 16వ ఆర్థిక సంఘం భేటీలో సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్ సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్) దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్‌అని, మా రాష్ట్రం యంగెస్ట్ ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని పేర్కొన్నారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ, ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్‌గా మారిందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందన్నారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్%-%బడ్జెట్ రుణాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో మౌలిక ప్రాజెక్టులకు నిధుల సవిరీకరణకు ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిరదన్నారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు సక్రమంగా నిర్వహించక పోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలన్నారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను విరీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను విరీరు నెరవేర్చితే దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానవిరీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణను తాము ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని రేవంత్ అన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించాలని, దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో ..మిగతా 2లో

వినాయక సాగర్‌లోనే నిమజ్జనాలు

హైకోర్టు తీర్పు నేపథ్యంలో గందరగోళం

హైదరాబాద్ సెప్టెంబర్ 10(నిఘా న్యూస్) హుస్సేన్ సాగర్ లో వినాయక నిమజ్జనానికి తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏటా తరహాలోనే ఈసారి కూడా హుస్సేన్ సాగర్‌లో గణేష్ నిమజ్జనాలను నిషేధించాలని మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖల్కైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పిటిషన్ విచారణ సందర్భంగా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు చేయవద్దని, నీరంతా కలుషితం అవుతోందని పిటిషనర్ వాదనలు వినిపించారు. నిమజ్జనాల విషయంలో గతేడాది హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారు. అంతేకాకుండా ప్రస్తుతం కీలకంగా ఉన్న 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని విన్నవించారు. అయితే, పూర్తి వాదనలు విన్న తర్వాత ధర్మాసనం 'హైడ్రా'ను ప్రతివాదిగా చేర్చడానికి ఒప్పుకోలేదు. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషనర్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అలాగే ఆ పిటిషన్‌ను ధర్మాసనం తిరస్కరించింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు అయింది. ఇదిలావుంటే హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం మరోసారి ఆంక్షల ఉచ్చులో చిక్కుకుంది. హుస్సేన్‌సాగర్‌లో వినాయక ..మిగతా 2లో

సైబర్ క్రైమ్... కోఆర్డినేషన్ కేంద్రం ప్రారంభం

దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక సైబర్ నేరాల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆవిర్భావోత్సవంలో అమిత్ షా

2

సోలరైజ్డ్ గ్రామంగా కొండారెడ్డిపల్లి

సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంకల్పం.. సీఎం రేవంత్ ఆదేశాలతో అధికారుల సర్వే

హైదరాబాద్ సెప్టెంబర్ 10(నిఘా న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంతూరు కొండారెడ్డిపల్లిని రాష్ట్రంలోనే పూర్తిస్థాయి సోలరైజ్డ్ గ్రామంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా చేయుటకు అధికారులు పక్రియ ప్రారంభించారు. టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్, ఎండీ ముషారఫ్ ఫరూఖీ, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, రెడ్కో వీసీ, ఎండీ అనిల, సంస్థ డైరెక్టర్ కే రాములు, ఇతర శాఖల ముఖ్య అధికారులు మంగళవారం కొండారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు మాట్లాడి ఈ పైలట్ ప్రాజెక్టు వివరాలు తెలిపారు. కొండారెడ్డి పల్లిలో దాదాపు 499 గృహ వినియోగదారులు, 66 వాణిజ్య వినియోగదారులు, ..మిగతా 2లో

ఎలక్ట్రానిక్ మరమ్మతులకు హెల్ప్ లైన్

ప్రజల ఇబ్బందులను గుర్తించి పనిచేయండి

ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో బాబు భేటీ

విజయవాడ సెప్టెంబర్ 10(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో గత వారం రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి. వానలు ఏకధాటిగా కురవడంతో విజయవాడలోని బుడమేరు పొంగి ఉధృతంగా ప్రవహిస్తోంది. బుడమేరు ఉధృతికి లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలు పూర్తిగా నీటమునిగాయి. పలువురి ఇళ్లల్లోని వస్తువులు నీటికి కొట్టుకుపోగా మరికొన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా పాడయ్యాయి. దీంతో బాధితులు లబోదిబో మంటున్నారు. బాధితుల సమస్యలను అధికారులు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బాధితులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఇందులో భాగంగానే మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయా కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విడియాతో మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడను ..మిగతా 2లో

ఎమ్మెల్యే ఆరెకపూడి బీఆర్ఎస్ నేత కాదా?

ఆయనేమో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను అంటున్నారు

బీఆర్ఎస్ ఏమో మా పార్టీ నేత కాదంటున్నారు

పీఏసీ చైర్మన్‌గా ఆరెకపూడి నియామకం.. బీఆర్ఎస్ అంతర్గత వ్యవహారం

బీఆర్ఎస్ నేతల్లో విభేదాలకు తాము స్పందించం

శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ సెప్టెంబర్ 10(నిఘా న్యూస్) పీఏసీ చైర్మన్‌గా అరికపూడి గాంధీ నియామకాన్ని శాసనసభా వ్యవహారాశాఖ మంత్రి శ్రీధర్ బాబు సమర్థించారు. శాసనసభ నియమాల ప్రకారమే పీఏసీ ఛైర్మన్‌ను స్పీకర్ నియమించారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సీఎల్పీ కార్యాలయంలో విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను భారాస ఎమ్మెల్యేను అని పీఏసీ ఛైర్మన్ అరికెపూడి గాంధీ చెప్పారు. భారాస నేతలతో పీఏసీ ఛైర్మన్‌కు అభిప్రాయభేదాలు ఉంటే మాకేం సంబంధం. ప్రభుత్వాన్ని నడపాలని ప్రజలు మాకు తీర్పు ఇచ్చారని అన్నారు. ఫలితాల తర్వాత కూడా ఏదో జరుగుతుందని భారాస నేతలు కొన్ని రోజులు తిరిగారు. అంత తిరిగిన తర్వాత కూడా ప్రజలు మరోసారి తీర్పు ఇచ్చారు. భారాస వైఖరి మారలేదని చెప్పి లోక్‌సభ ఎన్నికల్లో జీరో తీర్పు ఇచ్చారు. జీరో ఎంపీ సీట్లు ఇచ్చినా కూడా ఆ పార్టీ వైఖరి మారలేదు. రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడే నైతిక హక్కు భారాసకు లేదు. ఇప్పటికైనా భారాస నేతలు వ్యవస్థలను గౌరవించాలని శ్రీధర్‌బాబు సూచించారు. ప్రతిపక్ష నాయకుడిని పీఏసీ చైర్మన్‌గా నియమించినట్టు అర్థం ..మిగతా 2లో

తెలంగాణకు 4 మెడికల్ కాలేజీలు

కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దామోదర

2

మ్యాన్ మేడ్ వరదలపై అప్రమత్తంగా ఉండాలి

హెూం మంత్రి అనిత సంచలన వ్యాఖ్యలు

2

మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు

ఇంటర్‌నెట్‌ను నిలిపి వేసిన అధికారులు

డ్రోన్లు, మిసైల్ దాడుల కారకులను అరెస్ట్ చేయ్యాలి

ఇంఫాల్ సెప్టెంబర్ 10(నిఘా న్యూస్) మణిపూర్‌లో డ్రోణులు, మిసైల్ దాడుల నేపథ్యంలో నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అయిదు రోజుల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపి వేస్తున్నట్లు మణిపూర్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర హెూం మంత్రిత్వ శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇంటర్నెట్ సేవలు తిరిగి 16వ తేదీన పునరిద్ధరిస్తామని ఆ దేశాల్లో స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన డ్రోణులు, మిసైల్ దాడుల ..మిగతా 2లో

మూడు నెలల్లో బీసీ కులగణన

బీసీ సంక్షేమ సంఘం పిటిషన్‌పై హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్) తెలంగాణలో కులగణన విషయం హైకోర్టుకు చేరింది. కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ రిట్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో బీసీసీ కుల గణన మూడు ..మిగతా 2లో

చిత్ర సీమలో లైంగిక వేధింపులు

హేమ కమిటీ నివేదికపై ఏం చర్యలు తీసుకున్నారు నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా..? కేరళ సర్కార్‌కు హైకోర్టు అక్షింతలు

2

వినాయక సాగర్‌లోనే నిమజ్జనాలు

మొదటి పేజీ తరువాయి...

నిమజ్జానికి క్రేన్లు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు వెనక్కి తగ్గింది. హుస్సేన్‌సాగర్‌లో ఇప్పుడు ఎటు చూసినా ఇనుప జాలీలు కనిపిస్తున్నాయి. నిమజ్జనాలకు అనుమతి లేదనే బ్యానర్లు వాటికి కట్టారు. హుస్సేన్ సాగర్‌లో గణేష్ నిమజ్జనానికి అనుమతి లేదు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ పేర్లతో బ్యానర్లు కట్టారు. దీంతో హుస్సేన్ సాగర్ లో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరుగుతుందా లేదా అనే ఉత్కంఠ కొనసాగుతోంది. మరోవైపు హుస్సేన్‌సాగర్‌లో గణపతి విగ్రహాల నిమజ్జనాలకు అనుమతి ఇవ్వకుండా గతంలో ఉన్న ఆదేశాలు అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖల్కైంది. ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది.. వినాయక నిమజ్జనం సందర్భంగా గతేడాది విగ్రహ తయారీదారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చింది. హుస్సేన్ సాగర్ సహ, హైదరాబాద్‌లోని జలవనరుల్లో ఎక్కడా విగ్రహాలు నిమజ్జనం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. గతేడాది నిమజ్జానికి నాలుగు రోజుల ముందు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు ఈసారి అమలయ్యేలా చూడాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు హుస్సెన్ సాగర్‌లో నిమజ్జనంపై ఆంక్షల నేపథ్యంలో భాగ్యనగర ఉత్సవ కమిటీ సభ్యులు ఏం విధంగా స్పందిస్తారనేది కూడా ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి వినాయక విగ్రహాల నిమజ్జనం వేళ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వివిధ రకాల విగ్రహాలతో ట్యాంక్‌బండ్ వద్దకు తరలివస్తారు. ప్రతి ఏడాది గణేష్ నిమజ్జనం సమయానికి ఈ అంశం తెర విరీదికి వస్తుంది. దీంతో హైకోర్టు సైతం ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించడం పరిపాటిగా మారింది. దానికి అనుగుణంగా బేబీ పాయింట్స్ ను ఏర్పాటు చేశామని, మట్టి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రభుత్వం వివరణ ఇస్తోంది.

చాకలి ఐలమ్మకు కేసీఆర్ నివాళి

మొదటి పేజీ తరువాయి...

బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని తెలిపారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ చెప్పారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా ఆమె జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడిరచారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని హరీశ్ రావు అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

సోలరైజ్డ్ గ్రామంగా కొండారెడ్డిపల్లి

మొదటి పేజీ తరువాయి...

867 వ్యవసాయ వినియోగదారులు, ఇతర కేటగిరిలతో కలుపుకుని మొత్తం 1451 వినియోగదారులు ఉన్నారు. ఈ మోడల్ ప్రాజెక్ట్ అమలు చేసేందుకు మంగళవారం నుంచి ఇంటింటి సర్వే చేయడం ప్రారంభించారు. ఈ సర్వే ద్వారా గ్రామానికి అవసరమైన సౌర విద్యుత్ కెపాసిటీని అంచనా వేసి డీపీఆర్ తయారు చేసి, ఇతర పక్రియలను ప్రారంభించ నున్నారు.

ఎలక్ట్రానిక్ మరమ్మతులకు హెల్ప్ లైన్

మొదటి పేజీ తరువాయి...

వరదలు ముంచెత్తాయని.. దీంతో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వాటి రిపేర్లు చేసే అంశంపై కంపెనీల ప్రతినిధులు బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వరదలతో ప్రజల ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసి పాడైపోయాయని చెప్పారు. కంపెనీలు సామాజిక బాధ్యతతో బాధితుల ఎలక్ట్రానిక్ వస్తువులు రిపేర్ చేయడానికి ముందుకు రావాలని సూచించారు. స్పేర్ పార్ట్స్ డిస్కౌంట్‌లో అందించాలని విన్నవించారు. ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక విరీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఇప్పుడు ఆయా కంపెనీల ప్రతినిధులు స్పందించే తీరే కస్టమర్లలో ఆ కంపెనీ బ్రాండ్ నిలబడేలా చేస్తుందని అన్నారు. కంపెనీల వారిగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి అదనంగా టెక్నీషియన్లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు విన్నవించారు. వారం రోజులు టార్గెట్ పెట్టుకుని పని చేయాలని కంపెనీల యాజమాన్యాలను సీఎం చంద్రబాబు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తితో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక సర్వీస్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి సేవలు అందజేస్తామని కంపెనీల ప్రతినిధులు బాధితులకు హామీ ఇచ్చారు.

మూడు నెలల్లో బీసీ కులగణన

మొదటి పేజీ తరువాయి...

నెలల్లో చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఎర్ర సత్యనారాయణ రిట్ పిటిషన్ విచారించిన న్యాయస్థానం ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. సత్యనారాయణ తరఫున నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫున వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ప్రభుత్వానికి మూడు నెలల గడువు ఇచ్చింది. ఆ లోపు బీసీ గణన చేపట్టి నివేదిక సమర్పించాలని పేర్కొంది.

ఆదాయమంతా అప్పుల పాలవుతుంది

మొదటి పేజీ తరువాయి...

మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో విరీ మద్దతు కోరుతున్నామని తెలిపారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు విరీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి సహాయం అందించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు. నేడు ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో భట్టి మాట్లాడుతూ పన్నుల నుంచి తెలంగాణకు వచ్చే ఆదాయం వాటాను 41శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయన్నారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ కఠినమైన నిబంధనలు విధిస్తున్నారన్నారు. ఫలితంగా కేంద్ర ప్రాయోజిక పథకాలను పొందడంలో రాష్ట్రాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని అందించాలని భట్టి కోరారు. తెలంగాణ రాష్ట్రం కీలక దశలో ఉన్నదని వేగంగా అడుగులు వేస్తోందన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.85 లక్షల కోట్లకు పైగా రుణ భారంతో సతమతం అవుతున్నదన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలన్నారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదని పేర్కొన్నారు. సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని, అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమని, చారిత్రిక కారణాల వల్ల అసమాన అభివృద్ధి ఇక్కడ ఉన్నదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందని వెల్లడిరచారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందన్నారు. సమానతల పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

సైబర్ క్రైమ్... కోఆర్డినేషన్ కేంద్రం ప్రారంభం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 10(నిఘా న్యూస్) దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో ఐదు వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్‌షా మంగళవారం మాట్లాడుతూ సైబర్ బేస్డ్ డాటా రిజిస్ట్రీ ఏర్పాటు, సైజర్ క్రైమ్ సమాచారం షేర్ చేసేందుకు ఒక పోర్టల్, అనుమానితులు భవిష్యత్ నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు నేషనల్ రిజిస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలకు ఎల్లలు లేవని, సైబర్ సెక్యూరిటీ లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రధాన బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇంటర్మీడియేటరీస్, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐడీ ఇంటర్మీడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్ (సీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఈ ఏజెన్సీలు అన్‌లైన్ ఆర్థిక నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా తక్షణ చర్యలకు దిగుతా యన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 'సహకార సమాఖ్య'కు ఒక ఉదాహరణగా సీఎఫ్ఎంసీ సేవలందిస్తుందన్నారు. మేవాత్, జామ్‌తాఢా, అహ్మదాబాద్, హైదరాబాద్, ఛండీగఢ్, విశాఖపట్నం, గౌహతిలలో ఏర్పాటు చేసిన ఏడు జాయింట్ సైబర్ కోఆర్డినేషన్ టీమ్‌లు మంచి ఫలితాలను ఇస్తున్నట్టు అమిత్‌షా చెప్పారు. 'సైబర్ కమాండోస్' ప్రోగ్రాం కింద రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీబీఐ వంటి సెంట్రల్ పోలీస్ ఆర్గన్నైజేషన్లకు చెందిన సుశిక్షితులతో ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. సైబర్ సెక్యూరిటీకి ఎదురవుతున్న ముప్పును ఈ టీమ్ సమర్థవంతగా ఎదుర్కొంటుందన్నారు. డిజిటల్ స్పేస్‌ను సురక్షితంగా ఉంచడంలో రాష్ట్రాలు, కేంద్ర సంస్థలకు ట్రైన్డ్ సైబర్ కమాండోలు సహకరిస్తారని చెప్పారు. ప్రపంచంలో జరిగే లావాదేవీల్లో 46 శాతం ఇండియాలోనే జరుగుతున్నందున సైబర్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు.

విద్యుత్ ఉద్యోగుల విరాళం పది కోట్లు

మంత్రి గొట్టిపాటితో కలసి చంద్రబాబుకు చెక్కు అందచేత

అమరావతి సెప్టెంబర్ 10(నిఘా న్యూస్) వరద బాధితులను ఆదుకునేందుకు విద్యుత్ శాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు. వరద భాదితులను ఆదుకునేందుకు భారీ విరాళాన్ని ప్రకటించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. విద్యుత్ శాఖ ఉద్యోగుల ఒకరోజు జీతాన్ని రూ. 10,61,81,614 లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. అనంతరం ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ వరదలతో నష్టపోయిన వారిని ఆదుకోవడానికి విద్యుత్ ఉద్యోగులు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు ఒకరోజు జీతాన్ని రూ. 10,61,81,614 సీఎం చంద్రబాబుకు అందజేశారు. విజయవాడ నగరంలో వరదల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో గత 10 రోజులుగా సీఎం చంద్రబాబు ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తున్నారు. స్వయంగా రంగంలోకి బాధితులకు అండగా నిలవడంతో పాటు పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. 70 ఏళ్లకు పైబడినా కూడా సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగి రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ప్రజలకు సేవ చేయడాన్ని ఆయన కొనియాడారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు అందిస్తున్న సేవలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. విద్యుత్ ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పని చేస్తూ తమ వంతుగా కష్టకాలంలో విలువైన సేవలు అందిస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. విద్యుత్ ఉద్యోగులు సమిష్టి కృషి కారణంగా తక్కువ సమయంలోనే 3%-% 4 లక్షల విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరణ చేశామన్నారు. విద్యుత్ శాఖ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు కూడా ముందుంటారని విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ అన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా విద్యుత్ ఉద్యోగులు పని చేస్తారని అన్నారు. ప్రస్తుతం సైతం రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చి, వీలులేని చోట సైతం విద్యుత్ కనెక్షన్లు పునరుద్ధరించారని తెలిపారు. సీఎం చంద్రబాబును కలిసి విద్యుత్ ఉద్యోగుల విరాళం చెక్కును అందజేసిన వారిలో ఏపీ ట్రాన్స్కో జేఎండీ కీర్తి చేకూరి, ఏపీ జెన్కో ఎండీ కేవీఎన్ చక్రధర్ బాబు, సీపీడీసీఎల్ సీఎండీ పట్టంన్ శెట్టి రవి సుభాష్, విద్యుత్ ఇంజనీర్ల అసోషియేషన్ ప్రతినిధులు, విద్యుత్ ఉద్యోగుల ఐకాస ప్రతినిధులు పాల్గొన్నారు. ఇదివరకే పోలీస్ శాఖ వరద బాధితులను ఆదుకునేందుకు భారీ విరాళం అందించింది. ఏపీ పోలీస్ అధికారుల సంఘం రూ.11.20 కోట్ల మేర విరాళం చెక్కును ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి అందజేశారు. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ఇలా ఒక్కోశాఖ వరద బాధితులను ఆదుకునేందుకు సీఎం సహాయనిధికి విరాళాలు ఇస్తున్నారు. వీరితో పాటు టాలీవుడ్ సినీ, రాజకీయ, వ్యాపార, ఇతర రంగాల ప్రముఖులు తోచినంత సాయం చేస్తున్నారు.

చిత్ర సీమలో లైంగిక వేధింపులు

తిరువనంతపురం సెప్టెంబర్10(నిఘా న్యూస్): హేమ కమిటీ రిపోర్ట్ గత కొన్ని రోజులుగా మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేస్తోంది. ఎంతో మంది నటీమణులు చిత్ర పరిశ్రమలో తాము ఎదుర్కొన్న పరిస్థితులను బయటకు వెల్లగక్కుతున్నారు. ఈ తరుణంలో కేరళ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులను ఆ కమిటీ బయటపెట్టిన తర్వాత కూడా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విరీరు ఏం చేస్తున్నారని ప్రశ్నించింది. నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారా..?అంటూ ప్రభుత్వం తీరుపై ఆందోళన వ్యక్తంచేసింది. రాష్ట్రం ఉదాసీన వైఖరి మమ్మల్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఒక కమిటీ వేసి, నాలుగేళ్లు ఖాళీగా కూర్చున్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విరీరు ఏం చేస్తున్నారు. మనలాంటి రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఉండటం దారుణం. మన రాష్ట్రంలో మహిళల జనాభానే అధికం. ఈ వేధింపుల వ్యవహారం చిన్న విషయం కాదు. సిట్ అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోర్టు పేర్కొంది. అలాగే ప్రభుత్వం మౌనాన్ని ఒక అవకాశంగా చూడొద్దని, ఈ వివక్షాపూరిత పరిస్థితులు మారాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టాలతో సమస్యలకు పరిష్కారం లభించకపోతే కొత్త చట్టాలను తీసుకురావడం గురించి ప్రభుత్వాలు యోచించాలని సూచించింది. 2017లో కొచ్చిలో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం సృష్టించింది. రౌడీలతో ఆమెపై లైంగిక వేధింపులు జరిపినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఆ కేసులో అతడు అరెస్టు అయ్యాడు. ఈ నేపథ్యంలో మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్

హేమ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ఈ కమిటీ మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై దిగ్భ్రాంతికర విషయాలను నివేదికలో పేర్కొంది. సినీ పరిశ్రమలో మహిళల సమస్యలు, వర్కింగ్ కండిషన్లు, రెమ్యూనరేషన్, సాంకేతికరంగంలో మహిళల భాగస్వామ్యం మొదల్కైన విషయాలపై అధ్యయనం చేసిన కమిటీ.. పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. పలువురు సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం 235 పేజీల నివేదికను కేరళ ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదిక బయటకు వచ్చిన తర్వాత పలువురు నటీమణులు తాము ఎదుర్కొన్న వేధింపులను బయటకు వెల్లడిరచారు. ఈ ఆరోపణలు కేరళలో సంచనలం సృష్టించాయి. దాంతో కేరళ చిత్రసీమకు చెందిన అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు మోహన్‌లాల్‌తో సహా ఇతర సభ్యులు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు, నటీమణుల ఆరోపణలు తీవ్రమైన నేపథ్యంలో వాటిని విచారించేందుకు ముఖ్యమంత్రి విజయన్ ఏడుగురు సభ్యులతో సిట్ ఏర్పాటుచేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు

మొదటి పేజీ తరువాయి...

వెనుక ఉన్న వారిని వెంటనే అరెస్ట్ చేయ్యాలని డిమాండ్ చేస్తూ సోమవారం మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లోని కైరావన్ బంద్ మహిళా మార్కెట్ వద్దఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. మణిపూర్ ప్రాదేశికతతో పాటు పరిపాలన సమగ్రతను కాపాడాలంటూ వారంతా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీజీపీతో పాటు రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుని తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిరసనకారులు ఆందోళన చేపట్టారు. అందులోభాగంగా వారంతా రాజ్‌భవన్ వైపు వెళ్లేందుకు యత్నించారు. దీంతో వారిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భద్రతా దళాలు నిలువరించాయి. ఆ క్రమంలో ఆందోళనకారులు, భద్రతా దళాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దాంతో ఆందోళనకారులపై భద్రత దళాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. దాడులకు నిరసనగా మణిపూర్ యూనివర్శిటీ విద్యార్థులు సైతం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు. విద్యార్థుల ఆందోళనలు, నిరసనల కారణంగా మధ్య తూర్పు, పశ్చిమ ఇంఫాల్ జిల్లాల్లో కర్ఫ్యూను పోలీసులు విధించారు. దాదాపు 16 నెలల క్రితం మణిపూర్‌లో రెండు తెగల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణల కారణంగా దాదాపు 200 మందికిపైగా ప్రజలు మరణించారు. అలాగే వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఆ తర్వాత పరిస్థితి సద్దుమణిగిందని భావిస్తున్న తరుణంలో సెప్టెంబర్ 6వ తేదీన మళ్లీ డ్రోణులు, మిసైల్ దాడుల్లో చోటు చేసుకున్నాయి. ఈ సందర్భంగా చోటు చేసుకున్న హింసలో 8 మంది మరణించగా 12 మంది తీవ్రంగా గాయపడ్డారు.

తెలంగాణలో మరో 4 మెడికల్ కాలేజీలు

హైదరాబాద్: తెలంగాణలో మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మెదక్, యాదాద్రి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ మంగళవారం నాడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తు చేసిన 4 మెడికల్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. కాలేజీలకు అనుమతిపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య శాఖ నేడు (సెప్టెంబర్ 10న) లేఖ పంపించింది. మంజూరైన నాలుగు కాలేజీలలో ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, తెలంగాణలో మరో 200 మెడికల్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే గద్వాల్, నారాయణపేట్, ములుగు, నర్సంపేట్ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతి రావడం తెలిసిందే. కేంద్రం తాజా నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 8 కాలేజీల్లో కలిపి 400 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. కొత్త సీట్లతో కలుసుకుని తెలంగాణలో ప్రభుత్వ కాలేజీల్లోని మొత్తం సీట్ల సంఖ్య 4090 కానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది మొత్తం 8 కాలేజీలకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసింది. జూన్‌లో ఈ కాలేజీల పరిశీలనకు వచ్చిన నేషనల్ మెడికల్ కమిషన్ అధికారులు, ఇక్కడ అవసరమైన సౌకర్యాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. టీచింగ్ స్టాఫ్, సౌకర్యాలు లేకుండా తాము అనుమతులు ఇవ్వలేమని ఎన్ఎంసీ స్పష్టం చేసింది. సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. కొత్త కాలేజీల మంజూరు కోసం చేయాల్సిన ఏర్పాట్లకు అవసరమైన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది. కొత్తగా మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కృతజ్ఞతలు తెలిపారు. కాలేజీల ఏర్పాటు కోసం సకాలంలో అవసరమైన నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, అడిషనల్ డీఎంఈ, ఇతర ఉన్నతాధికారులను మంత్రి దామోదర అభినందించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను డెవలప్ చేసి, ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

మ్యాన్ మేడ్ వరదలపై అప్రమత్తంగా ఉండాలి

విజయవాడ సెప్టెంబర్ 10(నిఘా న్యూస్): విజయవాడలో వరదల ముంపునకు కూటమి ప్రభుత్వమే కారణమంటూ వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. జగన్ రెండుసార్లు బయటకొచ్చి తమ ప్రభుత్వంపై బురద జల్లి వెళ్లారని విమర్శించారు. ప్రకాశం బ్యారేజీకి పూర్తిస్థాయిలో వరద చుట్టు ముడుతుంటే, దానిని కూడా డిస్ట్రబ్ చేయడానికి, విధ్వంసం చేయడానికి జగన్, వైసీపీ నేతలు ప్రయత్నించారని మండిపడ్డారు. విశాఖపట్నంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడారు. ఏపీలో విధ్వంసం సృష్టించడానికి బోట్లను, వదిలిపెట్టారని ఇరిగేషన్ అధికారులే చెబుతున్నారని తెలిపారు. పిల్లర్లను ఢీకొట్టి ప్రమాదం జరిగితే, కొన్ని వేల మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయేవని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్దండరాయపురంలోఉన్న బోట్లు ప్రకాశం బ్యారేజికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బోట్లు పోయాయని ఈరోజు వరకు ఎవరూ ఎందుకు ఫిర్యాదు చేయలేదని నిలదీశారు. వైసీపీ నేతలు నందిగామ సురేశ్, తలశిల రఘురాం అనుచరులకు చెందిన బోట్లతోనే ఈ కుట్రలకు పాల్పడ్డారని ఆరోపించారు. క్రిమినల్ మైండ్ ఉన్న నాయకుడు ప్రజల కోసం ఆలోచించ

వినాయక వేడుకలలో భాగంగా ఆంజనేయ నగర్ లోని శ్రీనివాసన్ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన గణపతిని సోమవారం రాత్రి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు భజన పాటలతో అలరించారు. కార్యక్రమంలో ఎల్.నర్సింగరావు, లక్ష్మి, చరణ్, స్వానంది, ఆదిత్య సాయి వరుణ్ తదితరులు ఉన్నారు.

-బోడుప్పల్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

పేదలను ఆదుకోవడమే పండుగల సారాంశం

వినాయక చవితి సందర్భంగా రక్తదాన శిబిరం

రామగిరి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): రామగిరి పట్టణంలో అంబేద్కర్ కాలనీలో రజిని చారిటబుల్ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో రామగిరి యువత ,అంబేద్కర్ కాలనీ పెద్దలు, యూనిక్ స్టార్స్ టీం సహకారంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో దాదాపు 50 మంది యువకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నా వెంకటేష్, మాట్లాడుతూ పండగ అంటే మనం జరుపుకోవడం కాదు మన చుట్టూ ఉన్న వారికి ఆపదలో ఆదుకోవడం అనే నిదానంతో ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము నరేష్ మాట్లాడుతూ మన రక్తదానం మరొకరు ప్రాణదానం అనే నినాదంతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. రామాంజనేయులు మాట్లాడుతూ ఈ యొక్క రక్తాన్ని అనంతపూర్ లో ఉన్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకుకు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా తలసేమియా చిన్నారులకు మరియు డయాలసిస్ బాదితులకు ఈ రక్తాన్ని ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు ,నరేష్, నాగభూషణ, ఆంజనేయులు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తి దేశ ప్రజలకు ఆదర్శం

జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్

రామంతాపూర్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలంగాణ ప్రజలు మర్చిపోరని మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం రామంతపూర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సాయుధ తెలంగాణ పోరాట కాలంలో ఐలమ్మ కనబరిచిన ధైర్య సాహసాలను స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. ఐలమ్మ పేద వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగంచేసి తన కుటుంబాన్ని కోల్పోయిందన్నారు. పెత్తందారీ వ్యవస్థను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని బీసీ లందరూ ఐక్యంగా నిలిచి హక్కులు సాధించుకోవాలని మహేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జగదీష్ నడిగొట్టి చంద్రం, పి.శంకర్, కె.లక్మం, ఎస్.మల్లేష్ యాదవ్ గంట శంకర్ జి.సురేష్. వి.సురేష్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

నూతన ఎస్సైని కలిసిన కుల సంఘ నేతలు

వలిగొండ, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నూతనంగా వచ్చిన ఎస్ఐ ని యుగంధర్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అంబేద్కర్ పుస్తకం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాలు నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర మాదిగ, మండల ఇంచార్జి దుబ్బ దానయ్య మాదిగ, మండల ఉపాధ్యక్షులు గొల్ల అరుణకుమార్, కాడిగళ్ల చెన్నయ్య, మాల మహానాడు రాపోల్ పవన్ కుమార్, ఎంఎస్ఎఫ్ నాయకులు రెడ్ల రేపాక మాజీ ఉపసర్పంచ్ కందులు నరేష్ కాడిగళ్ల రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పోరాట స్ఫూర్తిని చాటిన నిప్పుకణిక ఐలమ్మ

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ రజక సంఘం ఆధ్వర్యంలో నివాళులు

షాద్ నగర్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా వారికి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మండలం పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు విట్యాల పెంటయ్య, గౌరవాధ్యక్షులు నందిగామ రామచందర్, తాలూకా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డిగూడెం అశోక్‌ల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. స్థానిక రజక సంక్షేమ సంఘం నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మెరిసే విప్లవ ధ్రువతార, దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత ఆమే చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ అని అన్నారు. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైందనీ, తొలి భూపోరాటానికి నాంది పలికి, దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించిందనీ, ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందనీ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు విట్యాల పెంటయ్య, గౌరవ అధ్యక్షులు నందిగామ రామచందర్ తాలూకా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి గూడ అశోక్, సెక్రెటరీ నందిగామ శేఖర్, చించోడు అనంతం, జంగం మల్లేష్, తీగపూర్ ఆంజనే, మాణిక్యం, బుడంపాడు నర్సింలు, శివ, జుట్టు బాలరాజ్, రామస్వామి, దేవగిరి రామకృష్ణ, దేవగిరి అశోక్, సున్నం రాజు, కిట్టు, యాదయ్య, శేఖర్, శీను, నందిగామ మల్లేష్, మిల్టీ శీను, బొగ్గుల అంజయ్య, నందిగామ మల్లేష్, రజక సంఘ నాయకులు, అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, అన్వర్, జగదీశప్ప, వీరేశం, కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, కేకే కృష్ణ, స్వరూప, రాజు, ఆగిరి రవికుమార్ గుప్తా, పురుషోత్తం రెడ్డి, మురళీ మోహన్ అప్పి, భాస్కర్, కొత్తపేట ఉస్మాన్, మనీష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టెన్ని కాయట్ పోటీలలో రాణించండి

ప్రముఖ న్యాయవాది జి.శ్రీధర్ రెడ్డి

కర్నూలు, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): కర్నూల్ నగరంలోని గుడ్ షెఫర్డ్ స్కూల్ నందు మంగళవారం నిర్వహించిన జిల్లా టెన్ని కాయిట్ సబ్ జూనియర్స్ బాల బాలికల ఎంపిక పోటీలను ప్రముఖ న్యాయవాది జి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు ఆడడం వలన శక్తి సామర్థ్యాలు మెరుగుపడతాయని ఆయన తెలియజేశారు. విశిష్ట అతిథిగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పాల్గొని భూపతి రావు మాట్లాడుతూ జిల్లాస్థాయి టెన్ని కాయిట్ ఎంపిక క్రీడా పోటీలకు వచ్చిన వారందరికీ అభినందనలు తెలియజేస్తూ క్రీడలలో పాల్గొనేలా మీ తల్లిదండ్రులు మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు, కాబట్టి జిల్లాకు రాష్ట్రానికి జాతీయ స్థాయి రాణించేలా కృషి చేయాలని తెలిపారు. అలాగే జిల్లా టెన్ని కాయిట్ అసోసియేషన్ కార్యదర్శి రమణ మాట్లాడుతూ 36 వ రాష్ట్ర స్థాయి టెన్ని కాయిట్ పోటీలు శ్రీకాకుళం జిల్లాలోని పలాస మండలంలో జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ నరహరి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్యామల, వెంకటలక్ష్మి, సురేష్, మధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు

కోరుకొండ, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ఇటీవల కురిసిన వర్షాలు, సూరంపాలెం డ్రైనేజీ కాలువ అదనపు నీరు వల్ల కోరుకొండ సబ్ డివిజన్ లోని, కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం, రాఘవాపురం, నాగంపల్లి, సూరంపాలెం, మునగాల, కోటికేశవరం, గ్రామాల్లో వరి పొలాల్లో కొద్ది మేర ప్రభావం కనిపించినదనీ, సుమారు 200 ఎకరాల వరి పంట పాక్షికంగా ముంపునకు గురయ్యినదని, 60 ఎకరాలు పూర్తిగా నీటి మునకలో ఉందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు కోఆర్డినేటర్, డా.చల్లా వెంకట నరసింహరావు, ప్రధానశాస్త్ర వేత్తల డా.మానుకొండ శ్రీనివాస్ తెలిపారు. డా.నరసింహరావు మాట్లాడుతూ ఇటీవల వర్షాల వల్ల, స్థానిక సూరంపాలెం మురికి కాలువ పోటెత్తడం వలన, అదనపు నీరు వలన వరి పొలాలు మునకకు గురవ్వడమే కాకుండా, కొంత మేర నేల కోతకు గురయ్యిందన్నారు. పొలాల నుండి నీరు బయటకు పోకపోవడం వల్ల, అక్కడక్కడా పంట మునిగినా, వెంటనే నీరు బయటకు పోతున్నదనీ, రైతు సోదరులు ఆందోళన పడవద్దని తెలిపారు. వర్షపు నీటినుండి తేరుకొన్న పొలాలలో ఎకరాకు 20 కిలోల పొటాష్ తో పాటు, 20 కిలోల యూరియా వేసుకోవాలన్నారు. ఎండ తీవ్రత పెరిగేకొద్దీ అక్కడక్కడ కనిపిస్తున్న ఆకుముడత ఉధృతి పెరిగేకొద్దీ అవకాశం వున్నందున, నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2.0 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. స్వర్ణ, ఎంటియు 1318 వంటి రకాలకు నత్రజని ఎరువును తగ్గించుకోవాలని సూచించారు. బి పి టి 5204 లాంటి సన్న రకాలలో తెగులు ఉధృతి కనిపించే అవకాశం వున్నందున పైన సూచించిన మందులను పిచికారీ చేయాలన్నారు. ముంపు ప్రాంతాల పర్యటనలో డా. చల్లా వెంకట నరసింహ రావుతో బాటు, ప్రధాన శాస్త్రవేత్త డా.మానుకొండ శ్రీనివాస్, కోరుకొండ ఏ డి ఏ, బి కే మల్లికార్జున రావు, జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ జయ రామలక్ష్మి వ్యవసాయ అధికారి గౌరీ దేవి, ఆత్మా ఏ టి ఎం జె. జయశ్రీ, వి ఏ ఏ దేవి ప్రసాద్ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

షాద్ నగర్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

షాద్ నగర్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): దొరల పెత్తనాన్ని ఎదురించి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, దొరల గడిలను గడగడలాడించిన విప్లవ మూర్తి చాకలి ఐలమ్మ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కొనియాడారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వీరితోపాటు స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్ వైస్ చైర్మన్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైందనీ, తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి సాయుధ పోరాటాన్ని గడగడలాడించారని అన్నారు. ఈ మహాసభతో ఉత్తేజం పొందిన ఐలమ్మ ఆంధ్ర మహాసభ కార్యకర్తగా చేరి చురుగ్గా పనిచేసిందనీ, పాలకుర్తి మండలంలోని మల్లంపల్లి దొరల నుంచి భూములు కౌలుకు తీసుకొని పండించిన పంట పొలాలపై విస్నూరు దేశ్‌ముఖ్ కిరాయి గూండాలు దాడులు నిర్వహించి ధాన్యాన్ని స్వాధీన పరుచుకున్న క్రమంలో ఆంధ్ర మహాజన సభ కార్యకర్తలు ఐలమ్మకు అండగా నిలిచారనీ కిరాయి రౌడీలను తరిమి కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారన్నారు. ఈ నేపథ్యంలో రజాకార్లు ఐలమ్మ ఇంటిని తగులబెట్టి ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఆమె కూతురు సోమనర్సమ్మపై అత్యాచారానికి పాల్పడ్డారనీ ఈ క్రమంలోనే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బీజం పడగా, పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యంతో పాటు 90 ఎకరాల భూమిని ప్రజలకు పంచారనీ ఐలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది అమరులు కాగా, మొత్తంగా 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగిందనీ చివరకు 1985 సెప్టెంబర్ 10న ఐలమ్మ అనారోగ్యంతో తుది శ్వాస విడిచిందనీ ఆమె సేవలను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కౌన్సిలర్లు కానుగుఅనంతయ్య, బచ్చలి నరసింహ, టిఆర్ఎస్ నాయకులు జూపల్లి శంకర్ పిల్లి శేఖర్, చెరుకు శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైద్యం.. రోగులకు దివ్య ఔషధం

ఆసుపత్రి సూపరింటెండెంట్ మాలతి శ్యామల

హైదరాబాద్/బల్కంపేట, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): భారతీయ వైద్య విధానంలో ప్రకృతి వైద్య విధానము ఒకటని, ఈ విధానం అతి పురాతనమైనది. ఈ విధానంతో చికిత్సలు ప్రాచీన కాలం నుండి మనుగడలో ఉన్నాయి. తెలంగాణ యోగాధ్యాయన పరిషత్ న్యాచురోపతి ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ నగరంలోని బల్కంపేట ప్రకృతి చికిత్సలయానికి ప్రత్యేక పేరు ప్రతిష్టలు ఉన్నాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాలతి శ్యామల వెల్లడించారు. డాక్టర్ బి. వెంకటరావు, డాక్టర్ బి. విజయలక్ష్మి దంపతులు 1949 వ సంవత్సరంలో ప్రకృతి చికిత్సలయంగా స్థాపితం చేశారని, ఇప్పటివరకు నిర్విరామంగా రోగులకు నాణ్యమైన చికిత్సలు అందుతున్నాయని వెల్లడించారు. ప్రకృతి చికిత్సాలయంలో ఆహ్లాదకర వాతావరణంతోనే రోగులకు సగం రోగం నయమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీరంలో ఉన్న రోగ నిరోధక శక్తిని అనుకూలమైన వాతావరణం సృష్టించి తత్వ చికిత్స చేయటాన్ని ప్రకృతి వైద్యం అంటారని పేర్కొన్నారు. ప్రకృతి ప్రసాదించిన మట్టి, నీరు, కాంతి, వాయువు, ఆకాశతత్వం అనే పంచభూతాలతో రోగులకు చికిత్స అందించడం జరుగుతుందని స్పష్టంగా వివరించారు. ఈ చికిత్సలో మానవ శరీరంలోని మలినాలను తొలగించి, మరల శరీరంలో శక్తిని పెంచి చైతన్యవంతులుగా మార్చి రోగులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని కల్పించడమే ప్రకృతి వైద్యం ప్రధాన సిద్ధాంతమని వెల్లడించారు. రోగాన్ని నిర్ధారించి, వ్యాధికి గల మూల కారణాలు కనుక్కొని తదనుగుణంగా చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి సహజ సిద్ధమైన ఆహారమే అందించడం జరుగుతుందని, ఈ ప్రకృతి సహజ సిద్ధమైన ఆహారం ప్రధాన ఔషధంగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం, తదితర యోగ సాధనాలు చేయించడం జరుగుతుందన్నారు. దీంతో ప్రాణవాయువును సమతుల్యంగా తీసుకొని, శరీరాన్ని అన్ని కోణాలలో ఆరోగ్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. వ్యాధి తీరును బట్టి పంచభూతాలతో చికిత్స అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రకృతి చికిత్సలయం 148 పడకలతో కొనసాగుతుందని, మహిళలకు ప్రత్యేక విభాగం, పురుషులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఆయుష్ వైద్యులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. ప్రజలు ప్రకృతి చికిత్సలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అతి తక్కువ రూపాయలకే నాణ్యమైన చికిత్స అందించడం జరుగుతుందని వివరించారు. మాత్రలు, ఔషధాలు రోగులకు అందించడం జరగదని సూచించారు.

వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ అవిష్కరణ పాల్గొన్న

ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

రామంతాపూర్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): రామాంతపూర్ డివిజన్ ధోబీ ఘాట్ రజక సంఘం వారు చాకలి ఐలమ్మ విగ్రహం ఎర్పాటు చేయాలని ఎమ్మేల్యే ని కొరగా తక్షణమే స్పందించి విగ్రహం ఎర్పాటు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మేల్యే లక్ష్మా రెడ్డి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ భూమికోసం బుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంథం జొత్స్న బాబు యాదవ్ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, సూరం శంకర్ చాంద్ పాషా జహంగీర్, బోసాని పవన్, శంకర్ మహేందర్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, మద్దురి శ్రీనివాస్ మనీష్ ఆలే రమేష్ రామచంద్రా చారీ, సాలార్ మహేందర్, సాగర్, కుర్న లక్ష్మి, మంజుల లక్ష్మి మారుతీ మున్న ఆపిల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ లో ఈటల వినాయక పూజలు

ఉప్పల్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి సోమవారం రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో మల్కాజిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి, రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి హబ్సిగూడ కార్పొరేటర్ చేతన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు, బిజెపి నాయకులు ఉప్పల్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులు

కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మౌలాలి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కాంస్య విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ విస్నూర్ దేశ్ముఖ్ ఆగడాలను ఎదురిస్తూ రైతాంగ సాయుధ పోరాటానికి నడుంబిగించిందన్నారు. రజాకార్ల గుండెల్లో దడ పుట్టించిన ఐలమ్మ సాయుధ పోరాటం చేస్తూనే ఉద్యమకారులకు అన్నం పెట్టిన అమ్మగా ఉద్యమకారుల హృదయాల్లో నిలిచిందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ, పీడన నుంచి విముక్తి కోసం జరిగిన ఆనాటి సాయుధ రైతాంగ పోరాటంలో దొరల గడీలను చాకలి ఐలమ్మ గడగడలాడించిందని అన్నారు. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకునికి శివంపేట మాజీ ఎంపీపీ పూజలు

తూప్రాన్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సుభాష్ చంద్రబోస్ వినాయక భక్త బృందం వారి మండపం వద్ద శివంపేట్ మండలం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్లూరి హరికృష్ణ కుమారుడు కల్లూరి తనీష్ రావు జన్మదినసందర్భంగామహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సిద్ధి వినాయకుని వేద బ్రాహ్మణులచే పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వినాయకుని ఆశీర్వాదం పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన వంటకాలకు కొబ్బరికాయ కొట్టి అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరి హరికృష్ణ ప్రారంభించారు. బి ఆర్ అంబేద్కర్ వినాయకుని వద్ద నిర్వహిస్తున్న మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొని భగవంతుని ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా వినాయక భక్త బృందం వారు హరికృష్ణ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ మహానదాన కార్యక్రమంలో తూప్రాన్ ప్రజా ప్రతినిధులు, సుభాష్ చంద్రబోస్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

బాలల సంరక్షణలో... మేడ్చల్ జిల్లాకు జాతీయ అవార్డులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్లాన్ ఇండియా అందించే జాతీయ పురస్కారాలలో రెండవ బహుమతి అందుకోవడం గర్వకారణంగా ఉందని సంస్థ చైర్మన్ ఏ ఎం రాజా రెడ్డి తెలిపారు. అంతకుముందు గణతంత్ర దినోత్సవం లోనూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న విషయాన్ని గుర్తు చేశారు. బాలల సంరక్షణ హక్కులు, రెస్క్యూ ప్రమాదాల నుంచి కాపాడటం, పునరావాసం,సంరక్షణ వంటి సంక్షేమాల్లో జిల్లా కమిటీ కృషి చేస్తున్నందుకు ప్లాన్ ఇండియా రన్నర్ గా నిలిచినట్లు తెలిపారు. బాలల సంరక్షణ కోసం చట్టాల అమలులో నిబద్ధతతో పనిచేస్తుందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల సంరక్షణ యూనిట్ చైల్డ్ లైన్ 1098 భరోసా వంటి కమిటీల సహకారం తో గొప్ప ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎన్ రామ్మోహన్, నాగ జయశ్రీ, ఎం.అర్చన పాల్గొన్నారు.

వీర వనిత పుట్టిన గడ్డ పాలకుర్తి

- ఐలమ్మ భవన నిర్మాణానికి ఎకరం స్థలం
- పాలకుర్తిలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు
- ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉంది: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాటం చేసిన వీర నారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం తో పాటు పాలకుర్తిలో దొరల పాలన ను పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తిరుగుబాటు చేసి అంతం చేశారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మంగళవారం పాలకుర్తి ఐలమ్మ సెంటర్ లో ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటకం కళ్ళకు అద్దినట్టుగా కళాకారులు ప్రదర్శించడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ" భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ భూపోరాటం మనవలేనిదన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గడీల పాలనను అంత మొందించడంలో పాలకుర్తి ప్రజల్లో చైతన్యం ఉందని, అదే స్ఫూర్తితో దొరల పాలనను అంతమొందించారని తెలిపారు. కళాకారు లందరికీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వం 15 లక్షలు కేటాయించిందని తెలిపారు. ఐలమ్మ పేరున భవనం నిర్మించేందుకు ఒక ఎకరం స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఐలమ్మ భూ పోరాట స్ఫూర్తితో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని అన్నారు. గత పది ఏళ్లలో పాలకుర్తి నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను చైతన్యం చేసి దొరల ఆగడాలను ఎదిరించి తిరుగుబాటు చేయడంలో చాకలి ఐలమ్మ మహిళ శక్తిగా ఎదిగిందని ఝాన్సీ రెడ్డి అన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటికను తిలకించిన ఝాన్సీ రెడ్డి. 1950లో ఉన్నామా 2024 లో ఉన్నామా అని ప్రశ్నించుకున్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను కళ్ళకు కట్టినట్లుగా కళాకారులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. అనంతరం కళాకారులకు పదివేల రూపాయల బహుమతిని అందజేశారు. పాలకుర్తి కి పోరాటాల గడ్డ అని పేరు ఉందని తెలిపారు. దొర గడీల పాలనను బద్దలు కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. ఐలమ్మ పోరాట, ఆశయ స్ఫూర్తితో పాలకుర్తి ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగామని, విజయం సాధించామని అన్నారు. అమెరికా నుండి పాలకుర్తి ప్రజలకు సేవ చేసి పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే పాలకుర్తికి వచ్చామని ఝాన్సీ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ వారసులు, మండల సిపిఎం పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీర్లపల్లికి అభినందనల వెల్లువ

రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా నియామకం

మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

నందిగామ, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ప్రభుత్వం ఎంపిక చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం చైర్మన్ వీర్లపల్లి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నాయకులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. ఎంతో నమ్మకానికి విశ్వాసానికి పేరు పొందిన చైర్మన్ వీర్లపల్లి శంకర్ అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంతో ఇష్టమని అన్నారు. ప్రభుత్వం వీళ్లపల్లి శంకర్ ను ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా నియమించడం శుభ పరిణామం అని ఆయన కొనియాడారు.

రోగులకు రొట్టెలు, పాలు పండ్లు పంపిణీ

గోకవరం, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన సేవా కార్యక్రమాలలో భాగంగా గోకవరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులు,గర్భిణీలకు పండ్లు, పాలు,రొట్టెలను మంగళవారం కంబాల శ్రీనివాసరావు సిబ్బంది పంపిణీ చేశారు. ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు, అక్కడికి చికిత్స కోసం వచ్చే ప్రజలు ,గర్భిణీలకు రొట్టెలు పాలు, పండ్లను కంబాల శ్రీనివాసరావు అందజేస్తున్నారు. ఈ మంగళవారం యధావిధిగా అందజేశారు. వారం వారం ఈ సేవా కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ వనజ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, సుదర్శన్, హేమంత్ రెడ్డి, ఉమా, హారిక తదితరులు పాల్గొన్నారు.

మానవ సమాజానికి సీతారాములే ఆదర్శం

టీటీడీ నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి

కౌతాలం/వీరలదిన్నె, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): యావత్ సమాజానికి సీతారాములే ఆదర్శమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. కౌతాలం మండలం, వీరలదిన్నె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలప్రారంభోత్సవం సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. తదనంతరం గీతాశ్రమం నిర్వాహకులు జయదేవానంద స్వామీజీ రామాయణంలోని ఆదర్శాలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి.మమత, డి.ఎల్.రమేశ్ గౌడ్, ఎల్. రవిచంద్ర గౌడ్, ఉప సర్పంచ్ ఎస్. హనుమంతు, దశరథ రెడ్డి, అర్చకులు కృష్ణ స్వామి, ఓంకార రెడ్డి, ఉసేని, ప్రహ్లాదరెడ్డి, రాఘవ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాంతారెడ్డి, నర్సన్న, నరసింహ స్వామి, లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరవనితకు ఘన నివాళులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): వీర తెలంగాణ ఉద్యమ నిప్పు కనుక వీర నారీ చాకలి ఐలమ్మ వర్ధంతి మంగళవారం ఇందిరా నెహ్రూ నగర్ లో రజక సంఘం ఆధ్వర్యంలో జరిగింది. కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో తెలంగాణ పాఠశాల విద్యలో ఆమె జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చారన్నారు. కార్యక్రమంలో రాము యాదవ్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మేడ్చల్ పెద్ద చెరువు ను పరిశీలించిన కలెక్టర్

మేడ్చల్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు మేడ్చల్ పెద్ద చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ వినాయక నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అధికారులు అను నిత్యం అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ అధికారులకు, పోలీసులకు నిమజ్జన సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి కలెక్టర్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చీర్ల రమేష్, మున్సిపల్ కమిషనర్ బి. నాగి రెడ్డి, డి ఈ విజయ లక్ష్మీ, టి పి ఎస్ రాధ కృష్ణ రెడ్డి, ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి, మేడ్చల్ జోనల్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి, ట్రాఫిక్ సి ఐ హనుమాన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ వర్ధంతికి ఘన నివాళులు

రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

హాజరైన వివిధ పార్టీల నాయకులు

ముస్తాబాద్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో చిట్యాల(చాకలి) ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు మండల రజక సంఘం అధ్యక్షులు పుల్లూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి మండల ప్రజా ప్రతినిధులు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు మాట్లాడుతూ మహనీయురాలు,ధైర్యశాలి ఐలమ్మ మా ఇంటి ఆడపడుచుగా పుట్టడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. బహుజన కులాల బానిస బతుకుల విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన వీరనారి ఐలమ్మ విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. తదుపరి ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం రజాకార్లను ఎదిరించి పోరాడి నిలిచిన వీరనారి ఐలమ్మ, ఆమె వర్ధంతి, జయంతి కార్యక్రమాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి ప్రభుత్వాన్ని కోరుతామని, అంతేకాకుండా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు చేసేలా ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, శ్రీనివాస్, రజక సంఘం అఖిల భారతీయ జిల్లా అధ్యక్షుడు మిరుదొడ్డి భాను, సుద్దాల దేవయ్య, రజక సంఘం నాయకులు భాను, శరయ్య, దీటి బాలయ్య,ఆకారం శ్రీనివాస్, మాచర్ల బాలయ్య,పర్శరాములు, రాజు, నాయకులు మల్లయ్య. కృష్ణ గౌడ్, తలారి నర్సింలు, రంజాన్ రాజలింగం. రజక సంఘం కుల బంధువులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జీవో 85 ని.. రద్దు చేయాలని పీహెచ్సీ వైద్యుల నిరసన

అనపర్తి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో గల ప్రభుత్వ పిహెచ్సి వైద్యులు జీవో 85 కి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన చేపడుతున్నట్టు నాలుగు మండలాల్లోని వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల్లోని వైద్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (ఎపిపి హెచ్ సి డి ఎ) వైద్యులు జీవో 85 వ్యతిరేకంగా తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు వైద్యులందరము నల్ల బ్యాడ్జిలు ధరించి విధులు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ జీవో వల్ల తమ మూడేళ్ల సర్వీసు అర్థం లేకుండా పోయిందని. ఇలా అకస్మాత్తుగా జీవోను మార్చడం అన్యాయం అని, తమ వృత్తి ప్రగతికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని అన్నారు. గత రెండు నెలలుగా జీవో 85 రద్దు చేయమని ఉన్నత అధికారులకు వివిధ శాసనసభ్యులకు అర్జీలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి సమాధానం రాలేదని వైద్యులు నిరసన వ్యక్తం చేశారు కోవిడ్ 19 సమయంలో తమ జీవితాలను ప్రమాదంలో పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుడు జీవో 85 ద్వారా పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయమని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుందని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ బాధను అర్థం చేసుకుని జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

భారీ వర్షాలకు నేల కూలిన ఇల్లు

బాధితులను పరామర్శించిన

మాజీ జెడ్పి చైర్ పర్సన్ నాగజ్యోతి

తాడ్వాయి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన షేక్ అక్బర్ పెంకుటిల్లు పూర్తిగా నెలమట్టం అవడంతో నిలువ నీడలేని పరిస్థితుల్లో ఉన్నాడని స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ములుగు జిల్లా మాజీ జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి మంగళవారం బాధిత కుటుంబం వద్దకు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి బాధితులకు భరోసా ఇచ్చారు. అదే విధంగా కాటాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన గుండు సీతమ్మ కుటుంబాన్ని సైతం పరామర్శించి ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల గ్రామంలో ఇల్లు కూలిపోయి ఉండడానికి గూడు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి తక్షణ సహాయం అందించి,ఇందిరమ్మ ఇల్లు కేటాయించి నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు అందించి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, మాజీ జడ్పీటీసీ. రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గండు బిక్షపతి, గ్రామకమిటి అధ్యక్షులు రంగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎట్టి జగదీష్ మండలం యూత్ అధ్యక్షులు కోట సురేష్ సీనియర్ నాయకులు లచ్చినర్సు ముత్తి రామారావు, మాజీ సర్పంచ్ వట్టం సావిత్రి బాలరాజు, ఎలాబోయిన నాగేశ్వర్రావు, బందెల సారయ్య, అట్టం ముత్తయ్య, లంజపెల్లి వెంకటేష్, అర్రెమ్ కృష్ణ, పాయం సమ్మయ్య, ఈర్ప విజయ, బైరి శ్రీలక్ష్మి, మర్రి మానస, మర్రి సదవలి సాయిరి దేవి తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రహరి గోడ నిర్మాణంలో అడ్డంకులు

తాహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన మహిళా సంఘం

ముస్తాబాద్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ఎస్సి కాలనీలో మహిళ సంక్షమ సంఘం కోసం కేటాయించిన భూమి ఆ భూమి మాదంటూ ఓ కుటుంబం సంఘం సభ్యులతో వాదనకు దిగారు.సంఘం సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని సర్వే నెంబర్ 113/3 లో 1-03 గుంటల భూమి ఉండేదని,దానిలో నుండే 0-12 గుంటల భూమిని అప్పటి గ్రామ సర్పంచ్ వెన్నమనేని నారాయణ రావు ప్రభుత్వ పాఠశాలకు,మహిళ సంఘం భవన నిర్మాణానికి కేటాయించి ఆ స్థలంలో గత 30 సంవత్సరాల క్రితమే నిర్మాణం జరగాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళ భవనం ప్రహరి గోడ నిర్మాణానికి కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం సహకా మంత్రి బండి సంజయ్ కుమార్ నిధుల నుండి 3 లక్షల రూపాయలు మంజూరు చేసి బండి సంజయ్ కుమార్ స్వయంగా వచ్చి భూమి పూజ కూడ చేశారని తెలిపారు. ఈ రోజు ప్రహరి గోడ నిర్మాణ పనులు ప్రారంభిస్తే,ఈ భూమి మాదని కొందరు అడ్డు కుంటున్నారని మాకు న్యాయం చేయాలని ముస్తాబాద్ తాశిల్దార్ సురేష్ కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జి మహేష్ మహిళ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ గేట్, శివంరోడ్ తదితర ప్రాంతాల్లో ఫుట్ పాత్ లపై అక్రమంగా ఏర్పాటుచేసిన టీ స్టాళ్లను, టిఫిన్ సెంటర్లను, తోపుడు బండ్లను మంగళవారం జిహెచ్ఎంసి సర్కిల్-16 ఎన్ ఫోర్స్ మెంట్ సిబ్బంది తొలగించారు. తిరిగి ఫుట్ పాత్ లపై అక్రమణాలు వెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

-అంబర్ పేట్ సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

నేడు ప్రజా భవన్ లో ప్రజావాణి

మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో హైదరాబాదులో ని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం వాయిదా వేసి బుధవారం, అనగా ఈ నెల 10న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం 11వ తేదిన జరుగుతుందని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తెలిపారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలు ఏవైనా అర్జీలు ఇచ్చేవారు ఇట్టి మార్పును గమనించి మంగళవారానికి బదులుగా బుధవారం వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

వినాయక నిర్జనం సందర్భంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ రోడ్డు మరమ్మతులు దగ్గర ఉండి చేయిస్తున్న వినాయక్ నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి.

-మల్కాజిగిరి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

తూప్రాన్ లో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

తూప్రాన్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపాలిటీలోని రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్ రావు, మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిన్నలింగ మల్లికార్జున్ గౌడ్, భారతీయ జనతా పార్టీ తూప్రాన్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ పోతురాజు ధనరాజ్, పోతరాజు నాగరాజ్, బిఆర్ఎస్ పార్టీ 15వ వార్డు అధ్యక్షులు బాయికాడ ఆంజనేయులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తప్పవు

ఎం.ఎల్.ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ

బెజ్జంకి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): బెజ్జంకి మండల కేంద్రము ఎంపీడీఓ కార్యా లయములో వివిధ పంచాయతీ కార్య దర్శులతో సమావేశమై ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలు చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చించిన శాసనసభ్యుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ. అనంతరం అయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్యం, మంచినీటి సరఫరా వ్యవస్థలో లోపాలను సరిదిద్దాలని, వర్షాలకు కొట్టుకొని పోయిన రోడ్లను పునర్నిర్మాణం చేయడం లాంటివి ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని, చదువుకున్న కార్యదర్శులు మరియు యువత వర్షాకాలంలో వచ్చే విషజ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని. గ్రామశుభ్రత మండల ఆరోగ్య భద్రత అని తెలిపారు. మండలాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై నివేదిక వచ్చాయని త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటాము అని తెలియజేసారు.

చాకి రేవులో.. సబ్బులా కరుగుతున్న రజకుల జీవితాలు

- రజకుల అభివృద్ధిని నీరు గారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి
- బిజెపి రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి

మెట్టుగూడ, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ పోరాట యోధురాలు వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతిని బి జె పి ఓ బి సి మోర్చా రజక సెల్ కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. సికింద్రాబాద్ లోని మెట్టు గూడ చౌరస్తా లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బిజెపి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనందగౌడ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, సికింద్రాబాద్ జిల్లా హరి, శారద ఆకారం రమేష్ ఓ బి సి మోర్చా కోశాధికారి, సరోజ, అనూష రాజమణి. సర్వేష్ రజక సెల్ కో కన్వీనర్ బి జె పి నాయకులు అనేక మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ ఒక అణగారిన కులంలో పుట్టిన మహనీయమైన మహిళ విరనారి చాకలి ఐలమ్మ. ఆమె స్ఫూర్తి మహిళ లోకానికి, వచ్చే తరాలకు కూడా ఆమె స్ఫూర్తిని అందించేందుకు మేధావులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆమె కోరారు. ఆ తర్వాత మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆనాడు నైజాం దొరలను ఎదిరించినందుకు ఏమో ఈరోజు పది సంవత్సరాలు దొర పాలన కూడా ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ మీద పెట్టలేదు కానీ వర్ధంతి, జయంతి ల పేరుతో ఒక రవీంద్రభారతి లో ప్రోగ్రాం మాత్రం చేస్తున్నారు. కానీ కార్యక్రమాన్ని చాకలి ఐలమ్మ విగ్రహమును ట్యాంక్ బండ్ మీద పెట్టి చేస్తే అది మీరు మా జాతికి ఇచ్చే గౌరవంగా భావిస్తాము. మేము చాకిరేవులో సబ్బు వలె కరిగిపోతున్నాయి మా జీవితాలు కరిగిపోతున్న మీకు ఎవరికి అవసరం లేదు. బడ్జెట్ అని పెడుతున్నారు, కానీ ఆ బడ్జెట్ ను పూర్తిగా ఖర్చు చేయడం లేదు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఐలమ్మ కు ఏమి చేయలేదు కావున ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ట్యాంక్ బండ్ పైన ఐలమ్మ విగ్రహం జయంతి వరకు ప్రతిష్టించి నిజంగా ఐలమ్మ మీద ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని అప్పుడే మీరు ఐలమ్ కు సమున్నత గౌరవంగా భావిస్తామని తెలిపారు. కేవలం 15 లక్షల రూపాయలు డబ్బు కేటాయించి వర్ధంతి, జయంతులను నిర్వహించడం వల్ల ఐలమ్మ అవమాన పరచినట్లే అని బిజెపి, ఓ బి సి మోర్చా రజక సెల్ కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు.

టిబి నివారణపై డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధులతో సమీక్ష

స్వస్థ నగరం నమూనా కార్యక్రమ అమలుపై సమీక్ష

మేడిపల్లి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): టీబీ విముక్త మున్సిపాలిటీల ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కలిసి చేపట్టిన 'స్వస్థ నగరం' నమూనా కార్యక్రమం అమలుపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మేయర్ అమర్ సింగ్ కమిషనర్ త్రిలేశ్వరరావు ఆధ్వర్యంలో డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధులు డాక్టర్ మహేష్, డాక్టర్ స్నేహ, ఎంసి సిఏఎన్ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం జరిగింది. టీబీ వ్యాప్తిని మూడింట ఒక వంతుకు తగ్గించడం, టీబీ సంబంధ కారణాలతో మరణాలను, వ్యాధి బాధితులు చికిత్స కోసం వెచ్చించే ఖర్చును తగ్గించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యాలు. మూడేళ్ల పాటు పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లు, పోచారం మున్సిపాలిటీలో ఈ సమూనా కార్యక్రమం అమలు చేస్తారు. టీబీ

వ్యాధి పెరగడానికి సామాజిక అంశాలు ప్రధానంగా ప్రభావం చూపే పట్టణ ప్రాంతాల్లో దీనిని నిర్మూలించడానికి, టీబీ విముక్త మున్సిపాలిటీలుగా మార్చడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది.

వలిగొండలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు

వలిగొండ, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో (చిట్యాల) చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు మండల రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అంటూ ఆమె వీరోచిత పోరాటాన్ని కొనియాడారు.భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, దేశ్ముఖ్లు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన వీర వనిత ఐలమ్మ అన్నారు.కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్‌తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బండిపై ఆమె విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు జనాభా ప్రాతిపదికన రాజకీయంగా అవకాశం కల్పించాలని ఇందిరమ్మ ఇండ్లు 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల

అధ్యక్షులు సాయిని యాదగిరి, వలిగొండ మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి, వడ్డెబోయిన వెంకటేశం, ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డిరేపాక మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్, ఎర్ర మహేష్, బూడిద భాస్కర్, ప్రవీణ్, బాలరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మెట్టులో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): కామ్రేడ్ చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం సిపిఐ పార్టీ కార్యాలయంలో తన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి ,సమితి సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ భూస్వాముల నుండి తన పంటలను కాపాడటం కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన గుత్పల సంఘం ద్వారా దొరలను, భూస్వాములను పట్టేళ్ళను, ఎదురించిన వీర వనిత, వేలాది మందికి ధైర్యాన్ని ఇచ్చిన యోధురాలు చాకలి ఐలమ్మ వారసత్వం కొన్ని సాగించాలని ప్రతి మహిళ చాకలి ఐలమ్మ చేసిన పోరాటాన్ని ఆశయాలను కొనసాగించాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా గుర్తించాలని తెలంగాణ సాయుధ పోరాటం యోధుల గురించి పాఠ్యాంశంలో ఎక్కించాలని కోరుతూ సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుధ పోరాటా అమరవీరులకు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పైన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా

ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, దాసరి ప్రసాద్, చిర్రా శేఖర్ కేతరాజు నరసింహ, దావుల రాములు, వేషాల నరసింహా, మహిళా సంఘం నాయకురాలు కాటి అరుణ, పట్టి నవనీత, లావణ్య, దేవమ్మ, చందన, సుజాత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

అమ్ముల బాల్ నర్సయ్య

సిద్దిపేట, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): నైజాం,రజాకార్లపై తిరగబడ్డ తెలంగాణ వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అని సిపిఎం పార్టీ కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ ఐలమ్మ 1946 నుండి 51 వరకు భూమికోసం భుక్తి కోసం నిజాం నవాబు జాగిర్ జమీందారుల దొరలకు, దుర్మార్గులకు వ్యతిరేకంగా సాగిన ప్రజా పోరాటంలో చాకలి చిట్యాల ఐలమ్మ కీలక పాత్ర పోషించిందని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్ ప్రాంతాల్లో తిరగబడ్డ చాకలి ఐలమ్మ

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలేకాదు, తెలంగాణ సాయుధ భూ పోరాటంలో ఎందరోకో ఆదర్శంగా నిలిచిన ఐలమ్మని అన్నారు. ఈ భూ పోరాటంలో ఎందరో అమరవీరులు రజాకారుల తుపాకీ తూటాలకు బలయ్యారని, భాంచన్ దొర,నీ కాళ్లు మొక్కుతా అన్న ప్రజలకు తురుగుబాటు నేర్పి ఆయుధాలు పట్టి పోరాటం నిర్వహించిన వారుకుడా ఎందరో అని అన్నారు. నాటి భూ పోరాటంలో ఐలమ్మకు మద్దతుగా దొడ్డి కొమరయ్యతో మొదటి వ్యక్తిగా ప్రాణత్యాగం చేశారని వీరి పోరాటాల ఫలితంగా నేడు తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు పంచారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ముడోజు కనకచారి, కె.కనకయ్య, తటోజు రవీంద్ర చారి, సిఐటియు నాయకులు బర్మ కొమురయ్య, బెల్లమయ్య, బాల్ లక్ష్మి, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట ఫలితమే వెట్టి నుండి విముక్తి

సిద్దిపేట, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం దుద్దెడ గ్రామ పంచాయితీ పరిధిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేపట్టిన భూ పోరాటంలో సాధించిన త్యాగపలితాలను గుర్తు చేస్తూ ఇలా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ సమావేశంలో కలెక్టరేట్

ఎఓ అబ్దుల్ రహమాన్, బిసి వెల్ఫేర్ సూపరింటెండెంట్ నర్సింలు, సిబ్బంది, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నల్లకుంట డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మంటపాల లో కార్పొరేటర్ వై.అమృత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంటపాల నిర్వాహకులు కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించారు.

-నల్లకుంట, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

పిసిసిని కలిసిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి

నారాయణఖేడ్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర నూతన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికయిన సందర్భంగా గాంధీ భవన్ కి వెళ్లి వారికీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి వారి సోదరుడు పట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు అన్వేష్ రెడ్డి. అనంతరం వారుపూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాటా శ్రీనివాస్ గౌడ్ పఠాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తదితర నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు టవల్స్ అందజేత

రాజమండ్రి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జ్యోతుల నెహ్రూ ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కాకినాడ పిలుపు మేరకు జిల్లా ఏపీఐఐసీ వంటసమగ్రి, పప్పులు, దుప్పట్లు, టవల్స్, చీరలు, లంగిస్, బిస్కట్స్ తదితర వస్తువులు సేకరించి విజయవడ మంగళవారం పంపించారు. ఇందులో భాగముగా గోకవరం మండలం టిడిపి నాయకులు దాసరి సీతారామ కృష్ణ తనవంతుగాదవళేశ్వరం/ఆటోనగర్రాజమహేంద్రవరం ఏపీఐసీసీకి అందచేయటం జరిగింది. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలు మేరకు, మనవంతు బాధ్యతగా మహా విపత్తులో ప్రజలు వరద బాధితులకు సాయం చేయాలని కొరుచున్నామని పిలుపు ఇవ్వడం జరిగింది. ఆహార పదార్థాలు కన్నా ఇంటి సామాగ్రి ఉత్తమ మని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ ధవలేశ్వరం ప్రెసిడెంట్ వాసుదేవ్, స్టాప్ పాల్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్

ఉప్పల్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ఉప్పల్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యంలో సాయి బాబా కాలనీ కాంగ్రెస్ నాయకుడు జంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఉప్పల్ కార్పొరేటర్ రజితరెడ్డి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ విగ్నేశ్వరునిఆశీస్సులుఅందరిపైఉండాలనిఅందరు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించినట్లు వెల్లడించారు. నవరాత్రి ఉత్సవాలనుశాంతియుతవాతావరణంలోభక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నగర్ కాలనీ అధ్యక్షులు బూత్కూరి రాజు గౌడ్ తుమల్ల దేవి రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి బొంగు రమేష్ గౌడ్ బిక్కుమళ్ల అశోక్ గుప్తా ప్రమోద చింటు మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి మమత రమ్య తదితరులు పాల్గొన్నారు

అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్ మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలిని కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే కమిషనర్ తో చర్చించారు.

-అంబర్ పేట్ సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

ముఖ్యమంత్రి సహాయ నిధికి రెండు కోట్ల విరాళం

హైదరాబాద్ రేస్ క్లబ్ తరపున మరో డైరెక్టర్ నరసింహా రెడ్డి తో కలిసి ఖమ్మం ఎంపీ, సీఎం కు చెక్కు అందుచేత

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ఇటీవలి భారీ వర్షాలు, వరదలకు పలు ప్రాంతాల్లో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లగా, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వానికి తనవంతుగా చేయూత నిచ్చేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ముందుకొచ్చారు. హైదరాబాద్ రేస్ క్లబ్ డైరెక్టర్ అయిన ఎంపీ మరో డైరెక్టర్ నరసింహా రెడ్డి తో వెళ్లి ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిశారు.రేస్ క్లబ్ తరపున రూ.2కోట్ల విరాళ చెక్కును ఇచ్చారు. వరద బాధితుల కోసం పెద్దమొత్తంలో అందజేయడం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బాగ్ అంబర్ పేట్ తురాబ్ నగర్ లోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వరీ దేవి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపానికి రోషన్, భరణి, సాయి కుమార్ తదితరులు 31 కిలోల లడ్డును సమర్పించారు. ఈ సందర్భంగా మంటప నిర్వాహకులకు వారు లడ్డును అందజేశారు.

-బాగ్ అంబర్ పేట్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

బిజెపి సభ్యత్వం ప్రారంభం

నల్లకుంట, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): నల్లకుంట డివిజన్ లోని ఫీవర్ హాస్పటల్ చౌరస్తాలో మంగళవారం భారతీయ జనతా పార్టీ మెంబర్ షిప్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత ముఖ్యఅతిథిగా పాల్గొని మెంబర్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అంబర్ పేట నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్ రాజ్, నల్లకుంట డివిజన్ కన్వీనర్ కె.బి.నర్సింగ్ రావు, నాయకులు మధుసూదన్ యాదవ్, వెంకటేష్ గౌడ్, లక్ష్మణ్ కుమార్, అర్జున్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని పూజల్లో పాల్గొన్న ఎంపీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గం ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నపూర్ణ ఎస్టేట్స్ అద్వర్యం లో కుషాయిగూడ ఇండస్ట్రియల్ ఏరియా అమర్ కృష్ణ అద్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి అంజి రెడ్డి సీత రామ్ రెడ్డి, ఏఎస్.రావు నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ పెద్ది శ్రీనివాస్ అజీజ్, విఠల్ నాయక్, లింగం, భూపాల్ రెడ్డి, సుంకు శ్రీకాంత్ రెడ్డి మల్లారెడ్డి నర్సింహా రమాకాంత్ సంతోష్ సాయి చరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వరదల్లో నష్టపోయిన బాధితులని ఆదుకోవాలి

సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు

విజయవాడ, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): విజయవాడలో వరద ఉధృతిలో ముంపు ప్రాంతాలలో చాలామంది ప్రాణాలు కోల్పోయారని వందలాది మంది నిరాశ్రయులు అయ్యారని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి వీరబాబు అన్నారు. ఆటో కార్మికులు తోపుడు బండి వర్తకులు టాక్సీ డ్రైవర్లు నిరాశ్రయులయ్యారని తెలిపారు. వీరందరినీ కూడా అనేక పార్టీలు ప్రభుత్వం మరి అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛంద సంస్థలు నిరాశ్రయులని ఆదుకోవడం జరిగిందని వీరబాబు అన్నారు. నష్టపోయిన కుటుంబాలకు ఐదు లక్షలు ఇవ్వాలని, అలాగే మృతి చెందిన వారికి ప్రతి ఒక్కరికి 25 లక్షలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) తరపున ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ట్రస్ట్ భూములపై.. తీర్పు వచ్చేంత వరకు సంయమనం పాటిద్దాం

ఇప్పటికీ ఏం.రమేష్ మహారాజే ట్రస్ట్ చైర్మన్

మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్

తాండూరు, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): విద్యా వికాస్ సమితి ట్రస్ట్ భూముల విషయం న్యాయస్థానంలో విచారణ కొనసాగుతుందని, ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోక్యం చేసుకోవడం సరికాదని మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ హెచ్చరించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని బీసీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు యం.రమేష్ మహారాజ్ నివాసంలో మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ అధ్యక్షతన విద్యా వికాస్ సమితి ట్రస్ట్ సభ్యులు ఉత్తమ్ చంద్, మాజీ జెడ్పిటిసి ధారా సింగ్ లతో కలిసి విలేకరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ ఆధ్వర్యంలో ఆనాడు 1972 వ సంవత్సరంలో విద్యా వికాస్ సమితి ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 1933 వ సంవత్సరంలో డెక్కన్ పోట్రిస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆర్థికంగా నష్టపోయింది. ప్రభుత్వానికి ఆ కంపెనీ బాకీ ఉండగా, తమ కంపెనీకి చెందిన 33 ఎకరాల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ఆ కంపెనీ యాజమాన్యం ప్రభుత్వాన్ని కోరింది. దీంతో అప్పటి ప్రభుత్వం టెండర్ ప్రక్రియ ద్వారా ఆ 33 ఎకరాల భూములను విక్రయించడానికి సిద్ధమైతే స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ ఆ 33 ఎకరాల భూమిని టెండర్ ప్రక్రియ ద్వారా కొనుగోలు చేసి విద్యా వికాస్ సమితి ట్రస్ట్ పేరున నమోదు చేయడం జరిగిందని వివరించారు. పీపుల్స్ డిగ్రీ కళాశాల సైతం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఎందరో విద్యార్థులు పీపుల్స్ డిగ్రీ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానంలో ఉన్నారని వెల్లడించారు. విద్యా వికాస్ సమితి చైర్మన్ లు మహారాజుల కుటుంబ సభ్యులే ఆనాడు నుంచి ఉన్నారని గుర్తు చేశారు. బీసీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు యం .రమేష్ మహారాజ్ ను విద్యా వికాస్ సమితి ట్రస్ట్ చైర్మన్ గా స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ నియమించారని, సభ్యులను

సైతం నియమించడం జరిగిందని తెలిపారు. అయితే మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ చనిపోయిన అనంతరం కొత్త ట్రస్ట్ చైర్మన్ గా స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ రెండో భార్య అయిన శశి ప్రభ వారికి వారే ట్రస్టు చైర్మన్ గా నియమించుకున్నారని గుర్తు చేశారు. నిజమైన ట్రస్ట్ చైర్మన్ గా యం.రమేష్ మహారాజ్ ఇప్పటికీ కొనసాగుతున్నారని వివరించారు. అయితే ఈ 33 ఎకరాల విద్యా వికాస్ సమితి ట్రస్ట్ భూముల విషయం న్యాయస్థానం పరిధిలో ఉండగా స్వర్గీయ మాజీ మంత్రి మాణిక్ రావు మహారాజ్ వర్ధంతి రోజున ఈ విషయం అనవసరంగా సోషల్ మీడియా ద్వారా తామే చైర్మన్ అని, తమకే ఈ భూములు చెందుతాయని చెప్పడం సరికాదని సూచించారు. వీరికి కాంగ్రెస్ నాయకులు మద్దతు పలకడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. న్యాయస్థానం తీర్పు వచ్చేవరకు అందరూ సంయమనం పాటించాలని ఘాటుగా హెచ్చరించారు. శశి ప్రభ వెంబడి ఉన్నవారే ట్రస్టు భూముల నుండి ఐదు ఎకరాల భూమిని విక్రయించడం ఎంతవరకు సమంజసం అని వారు మండిపడ్డారు. వీరు నీతులు చెప్పడం సరికాదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి చెడ్డ పేరు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. తాము సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులమే అని గుర్తు చేశారు.



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 5,26 వ డివిజన్లలో కొలువుదీరిన పలు గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు భక్తులు పాల్గొన్నారు.

-బాలాపూర్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

ఇందిరా మహిళా శక్తిక్యాంటీన్ ఏర్పాటు

ధర్మపురి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ఏర్పాటు చేయుటలో భాగంగా ప్రభుత్వ అధీనంలో ఉన్న భవనాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మంగళవారం ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల కాపిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ధర్మారం ఐ.ప్రవీణ్ కుమార్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి బి.రాజేందర్,మండల ప్రజా పరిషత్ ధర్మారం ఆమోదం మేరకు మండల ప్రజా పరిషత్ ధర్మారం మండల అధీనంలో గల పంచాయతి రాజ్ అతిథి గృహ ఆవరణలో నూతనముగా నిర్మించిన దుకాణా సముదాయము నుండి రెండు షట్టర్లను మారుతీ గ్రామైఖ్య సంఘం మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహించు కొనుటకు కేటాయించా మన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి రాజ్ శాఖ డిప్యూటీ ఈఈ కె.రాజమౌళి,మండల పంచాయతి అధికారి కె.రమేష్,పి.ఆర్ ఏఈ రాజశేఖర్,ఏపీవో ఎన్.రవి,ఐకెపి ఏపిఎం తులసిమాత,మారుతీ గ్రామైఖ్య సంఘం, ఐకెపి సిసి, తదితరులు పాల్గొన్నారు.

గుర్రంగూడలో.. అభివృద్ధి పనులను ప్రారంభించిన మేయర్

గుర్రంగూడ, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడ 6వ, 7వ డివిజన్ లలో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసి ప్రజల అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, ఏఈఈ బిక్కు నాయక్, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, ఆదుళ్ల ప్రతాప్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి శవం

పెబ్బేరు, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): గుర్తు తెలియని వృద్ధుడి శవం లభ్యమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని సాయిబాబా ఆలయం పక్కన శవం ఉం దని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి చేరుకొని పరిశీలించారు. శవాన్ని పోస్టు మార్టం కోసం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎవరైనా గుర్తుపడితే 87126 70624 నెంబర్ కు ఫోన్ చేయాలని ఎస్సై పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

ధర్మపురి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): నియోజక వర్గం గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పద్మపాణి సొసైటీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఐఈసి క్యాంపెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ లింక్ వర్కర్ సమీరా మాట్లాడుతూ సుఖ వ్యాధులు, ఎయిడ్స్,టీబి వ్యాధుల పట్ల 30 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధుల పట్ల లక్షణాలు, వాటి నివారణ మార్గాల గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుదర్శన్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐలమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

ఏటూరు నాగారం, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించన కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్ల పై ఉద్యమ గళమెత్తిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ జీవితం నేటి సమాజానికి ఆదర్శమని ఆమె పోరాటానికి నివాళిగా ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులు చదివే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అన్నారు. అంతేకాకుండా రజాకారులకు ఎదురొడ్డి పోరాడిన తొలి మహిళ చాకలి ఐలమ్మని, తెలంగాణ తిరుగుబాటు సమయంలో భారతీయ విప్లవ నాయకురాలు తెలంగాణ ప్రాంతంలోని భూస్వామ్య ప్రభువులకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు సమయంలో విస్నూర్ దేశ్‌ముఖ్ అని పిలువబడే జమీందార్ రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా ఆమె చేసిన ధిక్కార చర్య ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిందని అందుకుగాను తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఐలమ్మ విగ్రహంతో పాటు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసే విధంగా చూడాలని ఇట్టి విషయాన్ని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళుతున్నట్టుగా రఘు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయూబ్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల

ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,శివాలయం కమిటీ చైర్మన్ మాడుగురి ప్రసాద్, మండల సహాయ కార్యదర్శి ముమ్మనేని రమేష్,టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దల నవీన్, కర్ల తరుణ్ టౌన్ మాజీ అధ్యక్షులు టి.నరేందర్,ఇర్సవడ్ల కిరణ్,టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వి.తిరుపతి,సీనియర్ నాయకులు వి.మాధవ్,గడ్డం మహేష్,యూత్ నాయకులు నగవత్ కిరణ్,కందుకూరి రతన్,ఎల్లయ్య, చౌలం వికాస్ జి.రంజిత్, కె.రాజు, ఇ.రామ్మూర్తి, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు.. బైహెూప్ చారిటబుల్ ట్రస్ట్ సాయం

డోర్నకల్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): మానవసేవే మాధవసేవ సంకల్పంతో 130 మంది వరద బాధిత కుటుంబాలకు మేమున్నామంటూ వరద బాధితులకు బైహెూప్ చారిటబుల్ ట్రస్ట్ సహాయం. మంగళవారం ములకలపల్లి గ్రామానికి చెందిన మద్యనపు నాగేశ్వర్ రావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. డోర్నకల్ మండలం ములకలపల్లి గ్రామంలోని వరద బాధితులకు సర్పంచ్ జవాజ్ రాం ప్రసాద్, పిలుపు పేరుకు బైహెూప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 130 మందికి ఎం. నాగేశ్వరావు చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంప్రసాద్ మాట్లాడుతూ హృదయంతో మానవత దృక్పథంతో ఎవరైనా దాతలు ములకలపల్లి గ్రామంలో 10 రోజుల క్రితం వచ్చిన వరదకు 130 కుటుంబాలు సర్వం కోల్పోయాయి ఇంకా దాతలు వచ్చి వారికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. 130 మందిలో ప్రతి ఒక్క కుటుంబం కూలీ పనుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. గత వంద సంవత్సరాల క్రితం

వచ్చిన వరద ఆకేరు ప్రవాహానికి ఇప్పుడు రావటంతో సర్వం కోల్పోయారు. దాతలు ములకలపల్లి గ్రామాన్ని సందర్శించి సహాయం చేయగలరని రాంప్రసాద్ కోరారు.

ఆకేరు బాధితులకు బ్రిలియంట్ విద్యార్థుల సాయం

కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు

సిరోల్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ఆకేరు వరద బాధిత 50 కుటుంబాలకు బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరద బాధితులకు సహాయాలు మంగళవార సీరోల్ మండలం మోదుగులగడ్డ తండాలో ఆకేరు ప్రభావానికి సర్వం కోల్పోయిన 50 మంది వరద బాధితులకు 10 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు కూరగాయలు దుప్పట్లు, పంపిణీ చేశారు. వరద బాధితుల ప్రతి ఇంటికి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తిరిగి ధైర్యంగా ఉండాలని భరోసా ఇస్తూ నిత్యవసర సరుకులు అందచేసిన స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సహయ సహకారంతో వరదలో సర్వం కోల్పోయిన బాధితులకు మా వంతు సహాయంగా బియ్యం నిత్యావసరకులు కూరగాయలు దుప్పట్లు అందజేస్తున్నామన్నారు. వరదలో సర్వం కోల్పోయిన నిరాశగా మిగిలిన వరద బాధితులకు సహాయం చేయాలని తపన తో విద్యార్థులు ఉపాధ్యాయులు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కష్టకాలంలో ఉన్న ప్రజలను ఆదుకోవాలంటే గ్రామాల్లో ఉన్న ప్రజలు

సమిష్టిగా మంచి హృదయంతో ముందుకు వస్తే ఎంత పెద్ద పని అయన చేస్తామనడానికి మీము చేసే సహాయమే, కష్టాలో ఉన్న ప్రజలకు సహాయం చేయడంలో బ్రిలియంట్ హైస్కూల్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్బిఐ క్విజ్ పై విద్యార్థులకు అవగాహన

అశ్వారావుపేట, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ కి క్విజ్ కండక్ట్ చేసి బహుమతులు ప్రకటించిన విషయం తెలిసింది, ఈ సందర్భంగా డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ ఆదేశాలు మేరకు సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిట్రేసీ కౌన్సలర్స్ వి అంజిబాబు, డి చంటిలు అశ్వరావుపేట అగ్రికల్చర్ కాలేజీలో విద్యార్థులకు ఆర్బిఐ క్విజ్ పై అవగాహన కల్పించి స్టూడెంట్స్ ని రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్బిఐ 90వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఆర్బిఐ 90 పేరుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తుందని, విద్యార్థుల్లో రిజర్వు బ్యాంకు ఆర్థిక వ్యవస్థ గురించి అవగాహన

పెంపొందించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నాలుగు దశలో ఉంటాయని మొదటగా ఆన్లైన్ ప్రారంభమై స్టేట్, జోనల్, ఫైనల్ దశల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. ఆసక్తి ఉత్సాహం ఉన్న విద్యార్థులు https://www.rbi90quiz..in వెబ్ సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని, 2024 సెప్టెంబర్ 1 నాటికి 25 ఏళ్లు వయసులోపు ఉండి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ పోటీలకి అర్హులని వారు తెలియజేశారు. ఈ క్విజ్ లో పాల్గొనేందుకు ఒక కళాశాల నుంచి ఎంతమంది అయినా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆంగ్లం హిందీ భాషల్లో పోటీ ఉంటుందని, దేశ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలు, ఆర్బిఐ డిజిటల్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, క్రీడలు, సాహిత్యం, శాస్త్ర సాంకేతిక, సమకాలిని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ గా ఇస్తారని, దీనిలో ప్రైజ్ మనీ వివరాలు స్టేట్ లెవెల్ లో మొదటి బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్షన్నర, తృతీయ బహుమతి లక్ష ఉంటుందని అదేవిధంగా జోనల్ లెవెల్ లో ఐదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, నేషనల్ లెవెల్ లో పది లక్షలు, ఎనిమిది లక్షలు, ఆరు లక్షలు అందజేస్తారని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 17 వరకు ఉంటుందని, ఆన్లైన్ క్విజ్ ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ జరుగుతుందని అర్హులైన ప్రతి విద్యార్థి క్విజ్ లో పాల్గొని సర్టిఫికెట్ పొందవచ్చునని ప్రతిభ కనబరిచి బహుమతి కూడా పొందవచ్చునని అవకాశం వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించిన కొప్పుల

ధర్మపురి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి,మహిళా చైతన్యానికి ప్రతీక,అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి, తెలంగాణ తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పి ఎందరికో ఆదర్శంగా నిలిచిన చాకలి ఐలమ్మ అని అన్నారు.అనంతరం ధర్మారం మండల కేంద్రంలోని గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని కొలువుదీరిన గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచూరి శ్రీధర్, కార్యకర్తలు ఉన్నారు.

గణనాధుని సేవలో జగద్గిరిగుట్ట సిఐ

కుత్బుల్లాపూర్, 10 సెప్టెంబర్ (నిఘా న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ అంజయ్య నగర్ రోడ్ నెంబర్ 15 సమీపంలో ఉన్న అంజయ్య నగర్ కాలనీ బి ఎస్ ఆర్ నాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కుమార్ ఎస్ఐ శంకర్ అంజయ్య నగర్ ఏ యూత్ గణనాధుని దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ ఏ యూత్ సభ్యులు బి ఎస్ ఆర్ నాని అశోక్ ఉపేందర్ రవీందర్ సందీప్ భీమ్ రావు బుజ్జి శ్రీకాంత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అణచివేతపై తిరుగుబాటు తప్పదు

చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలో ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కుషాయిగూడ దోభీ ఘాట్ ఈసీఐఎల్ చౌరస్తా వద్ద ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసింది. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలుపాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధిరలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ఖమ్మం, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 39 వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మధిర మండల కేంద్రంలో రజక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేల్పుల బుజ్జి (బుజ్జన్న) ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మధిర రూరల్ ఎస్ఐలక్ష్మీ భార్గవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, శివాలయం మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తుమాటి నవీన్ రెడ్డి పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అన్నారు.భూమి,భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, దేశ్ముఖ్లు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన ధైర్యశాలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ ధైర్యసాహసాలు, చైతన్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సత్యం, మల్లెల ఆదిలక్ష్మి, వంగవీడు మాజీ సర్పంచ్,బండి వెంకటేశ్వరరావు,బండి కాళేశ్వరరావు, దేవరకొండ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో వేల ఎకరాల కబ్జా

- హైడ్రా కొరడా దులిపితే వెలుగులోకి వచ్చే అవకాశం
- చినుకు పడితే మునుగుతున్న పలు కాలనీలు
- చెరువులు కాలువల కబ్జాలతోనే దారుణం

సిద్దిపేట, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): జిల్లాలో కురుస్తున్న వర్షాలకు పలు కాలనీల నుండి వస్తున్న వరద నీటితో పాటు, ఆయా కాలనీల మురుగు కాల్వల నీరు కూడా తోడై పారడంతో ఇళ్లలోకి వచ్చి డెంగ్యూ, మలేరియా టైఫాడ్ వంటి విష జ్వరాలు సోకడానికి కారణం గత పాలకుల అనుచరులు చెరువు నాలలను మింగేయ్యడం వల్లే సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఈ దుస్థితి నెలకొంటుందని చెప్పడానికి నిదర్శనం, కోమటి చెరువు నుండి మొదలుకొని నర్సాపూర్ చెరువు వరకు ఉన్న వాగును చూస్తేనే అర్థమౌతుందని అంటున్నారు పట్టణ ప్రజలు. గతములో కోమటి చెరువు నిండి మత్తడి నర్సాపూర్ చెరువులోకి సుమారు 500 మీటర్ల వెడల్పుతో పారుతున్న వాగును గత పాలకుల అండదండలతో కొంతమంది అక్రమాలకు ఎగబడి పది మీటర్లకు కుదించడంవల్లే ఈ రోజు నీరంతా ఇళ్లలోకి చేరవలసిన దుస్థితి ఎదురైందని అంటున్నారు ప్రజలు. కోమటి చేరువు నుండి మొదలుకొన్న నల్లపోషమ్మ నగర్, శ్రీనగర్ కాలని, శ్రీనివాస్ నగర్, బ్యాంకు కాలని, బి ఎమ్ ఆర్ కాలేజ్ లను అనుకోని, నర్సాపూర్ చెరువు వరకు ఉన్న పరివాహక ప్రాంతంకు ఇరువైపులా ఉన్న భూములను కొంతమంది, అప్పటి అధికార బలంతో భూ ఆక్రమణలు చేపట్టి కోమటి చెరువు నుండి నర్సాపూర్ వరకు సుమారు 500 మీటర్ల వెడల్పుతో ఉన్న వాగును కబ్జా చేసి కుదించి విక్రయించడం వల్ల, శ్రీనివాస్ పారామెడికల్ కళాశాలతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఇండ్లన్ని మురుగు నీరుతో నిండి శిథిలావస్థలకు చేరుకునే పరిస్థితులు ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ మురుగునీరు ప్రవాహంతో విష జ్వరాల పాలవుతున్నామని అంటున్నారు ప్రజలు. ఈ అక్రమాల గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పరివాహక ప్రాంత కాలనీల ప్రజలకు ఊరటను కలిగేలా చూసుటకు హైడ్రా తప్పనిసరి అంటున్నారు జిల్లా ప్రజలు. శ్రీనగర్ కాలనీ బ్యాంకు కాలనీ పోచమ్మ నగర్ తదితర ముఖ్యమైన ప్రాంతాలలో లేఔట్ లేకుండానే ఇలా నిర్మాణాలు చేపట్టడంతో వరద నీరు ఎటు వెళ్లలేని పరిస్థితి నెలకొందని, స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని పేర్కొంటున్న ఆయా కాలని ప్రజలు. సిద్దిపేట జిల్లాలో ఎటుచూసినా చెరువులు, కుంటలు సైతం పూర్తిగా కబ్జాకు గురవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టా భూములు అయినప్పటికి ఎఫ్ టి ఎల్ భూములలో ఇళ్ల నిర్మాణం చేపట్టరాదు, కానీ ఇక్కడ పాలకుల అండదండలతో పట్టణ ప్రణాళిక అధికారులు కూడా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణ దారులతో చేతులు కలిపి జేబులు నింపుకుంటున్నారు కనుకే, సిద్దిపేట పట్టణంలో చిన్నపాటి వర్షానికే పలు ప్రాంతాలు మొత్తం నీటిమట్టమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో చూపిస్తున్న హైడ్రా కొరడాను సిద్దిపేట జిల్లాలో చూపించినట్లైతే, ఆక్రమణలకు గురైన లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు వెలుగులోకి వస్తాయని ప్రజలు అంటున్నారు. పట్టింపులేని అధికారులు మున్సిపాలిటిలో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు నిబంధనల ప్రకారం ధ్రువ పత్రాలన్నింటిని సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారి పరిశీలించి అనుమతులను ఇవ్వాలి కానీ ఇక్కడ సిద్దిపేట మునిసిపల్ అధికారులు అందుకు విరుద్ధంగా వ్యవహరించడం వల్లే ఈ దుస్థితి నెలకొనే పరిస్థితి ఎదురైందని ప్రజారోపణలు వెలువడుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఆమ్యామ్యాలకు కక్కుర్తి పడి ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడంతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయని అంటున్నారు. కొందరు ప్రభుత్వ భూ చట్టవ్యతిరేకమైన నిబంధనలను ఉల్లంఘించి డ్రైనేజీలు నాళాలు కబ్జాలు చేసి జీప్లస్ వన్ కోసం ఇంటి నిర్మాణ పనులకు అనుమతులు తీసుకొని జీ ప్లస్ ఒకటి నుండి మొదలుకొని ఐదు, ఆరు అంతస్థుల వరకు నిబంధనలకు విరుద్ధంగా పనులను చేపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాకు గురైన నాళాలు డ్రైనేజీలపై కట్టిన ఇంటి నిర్మాణాలను నిబంధనల ప్రకారం తొలగించినట్లైతే ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉంటాయని జిల్లా ప్రజల అభిప్రాయం.

భారీ వర్షాలపై హోంమంత్రి సమీక్ష

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): గత ఐదు రోజులుగా కురిసిన భారీ వర్షాలపై హోంమంత్రి అనిత విశాఖ కలెక్టరేట్ లో మంగళవారం సమీక్ష నిర్వహించారు. పంట నష్టాలు, రహదారులు రిజర్వాయర్లపై ప్రధానంగా ఆమె చర్చించారు. కొండవాలు ప్రాంతాల్లో తక్షణం చర్యలు చేపట్టాలని డాక్టర్ హరేంద్ర ప్రసాద్ ను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సిపి శంకభ్రత బాగ్చి పాల్గొన్నారు.

సిద్దిపేట జర్నలిస్టుల నూతన కార్యవర్గం

అర్బన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జైపాల్ రెడ్డి

సిద్దిపేట, సెప్టెంబరు 10 (నిఘా న్యూస్): సిద్దిపేట అర్బన్ మండలం వర్కింగ్ జర్నలిస్టుల సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అర్బన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జైపాల్ రెడ్డి, కార్యదర్శిగా కె.శ్రీనివాస్, కోశాధికారిగా బి.శ్రీనివాస్, ఆఫీస్ ఇన్చార్జిగా శ్రీకాంత్ లను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అర్బన్ మండల వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని అర్బన్ మండల జర్నలిస్టులకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగానూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు సతీష్, అరుణ్, రమేష్, స్వామి, సంతోష్, మహేష్, నరేష్, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయం

వైభవంగా సోమవారోత్సవ వేడుకలు

తిరుపతి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): భాద్రపద మాసంలో సోమ వారోత్సవాలనుపురస్కరించుకొని మంగళవారం రామకుప్పం మండల కేంద్రంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయం భక్తులతో కిటికీటలాడింది. భాద్రపద మాసంలో సోమ వారోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారికి నిత్య అభిషేకాలు నిర్వహించి భక్తులకు ఆలయ నిర్వాహకులు దర్శన ఏర్పాటు చేశారు. భక్తులచేత ఆలయ ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక కూడలి కావడంతో వేలాదిమంది భక్తాదులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో శనీశ్వర స్వామి, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి, వినాయక స్వామి ఆలయాల్లో భక్తులతో కిటకిట లాడాయి. నాగల పుట్ట వద్ద చెవి, ముక్కు, కళ్ళు, పాము పొడుగులు వేసి విశేష పూజలు చేశారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న వారోత్సవాలను నిర్వాహకులు, పోలీసులు భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా చర్యలు తీసుకున్నారు. భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ మోసం

బిఆర్ఎస్ నేతలు వినూత్న నిరసన

ముస్తాబాద్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): రుణమాఫీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తునందున బిఆర్ఎస్ పార్టీ యువత ఆధ్వర్యంలో కళ్ళకు గంతలతో వినూత్న నిరసన చేపట్టడం జరిగిందని యువ నాయకులు మనోహర్,స్వామి తెలియజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ గ్రామ అధ్యక్షుడు గాడిచెర్ల భరత్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రైతులను రుణమాఫీ పేరిట మోసం చేస్తుందని మహాత్మా గాంధీజీ విగ్రహం దగ్గర వినూత్న రీతిలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్,మాజీ సర్పంచ్ తాడేపు ఎల్లం,యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొమ్మేట రాజమల్లు, ఎండి.జహంగీర్,వంగూరి దిలీప్, పోతారం సతీష్, మల్లారెడ్డి, దేవరాజు, నాయకులు హనుమయ్య, గట్టయ్య, రమేష్, లింగంస్వామి, శ్రీకాంత్, విజయ్, రాకేష్, చందు, దేవరాజ్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ధర్మపురి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మెతుకు సత్యం ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబానికి సత్యం చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు.జూలపల్లిలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1996-97వ బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందరు నగదు జమ చేసి 18వేల ఆర్థిక సాయాన్ని సత్యం కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా సత్యం స్నేహితులు మాట్లాడుతూ చిన్న వయసులోనే తమ మిత్రుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పేదరికాన్ని తొలగించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను అలాగే రైతు వేదికలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి లబ్ధిదారులకు అందచేసారు, పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో పాలకుర్తి, దేవురుప్పల, కొడకండ్ల, మండలాలకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 38 మంది బాధితులకు మంజురైన 12 లక్షల రెండు వేల ఐదు వందల రూపాయలు (12,02,500) చెక్కులను పాలకుర్తి మండలానికి సంబందించిన 81 మంది లబ్ధిదారులకు రూ 81,09,396 విలువగల కళ్యాణాలక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ" కళ్యాణలక్ష్మి పథకాన్ని తొలుత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రపోజల్ చేశారని, అదే పథకాన్ని గత పాలకులు కొనసాగించారని కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ కాంగ్రెస్ పథకాలే అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాల నాయకులు రాజకీయ కక్ష సాధింపుతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అడ్డుకున్నారని రానున్న కాలంలో పేదల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు, గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానాకు భారీగా దెబ్బ తినటంతో తులం బంగారం అందించలేక పోతున్నామని వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు. పేదల సంక్షేమ కోసం ఆరోగ్యశ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంపై బీఆర్ఎస్ మోయలేని భారాన్ని వేసి ప్రజల భవిష్యత్ ను ప్రశ్నార్థకం చేసిందన్నారు. త్వరలోనే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా తులం బంగారం సైతం అందిస్తా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ధి పొందుతున్నారని, మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు బ్లాక్ కాంగ్రెస్ వివిధ మండల అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

విజయవాడలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సేవలు

విజయవాడ, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రెండవ రోజు విజయవాడ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ కృష్ణలంక నందు వరద ముంపు ప్రాంతాలలో స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న సహాయక చర్యల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. మెయిన్ రోడ్ లోనే కాకుండా సందు చివరి ఇంటి వరకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు పంపిణీ జరిగిందా లేదా సహాయక చర్యల గురించి అడిగి వివరంగా తెలుసుకున్నాడు. బాధితులు తెలిపిన పలు సమస్యలను పుస్తకంలో వ్రాసుకొని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. యువత వరద ముంపు ప్రాంతాలలో సహాయక చర్యలు అందించారు. వారిని పులివర్తి నాని ఎమ్మెల్యే అభినందించారు. వరదల కారణంగా కుటుంబ సభ్యుల్ని మరియు గేదెలను కాపాడే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన యువకుడు చంద్రశేఖర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి పలు విషయాలను కూలంకుషంగా చర్చించారు. బాధితులకు తన చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు సరుకులను పంపిణీ చేశారు. పులివర్తి నాని మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా విజయవాడ నీట మునగడంతో స్వయంగా ముఖ్యమంత్రి రంగంలోకి దిగి సహాయక చర్యలు అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు బాధితులకు సహాయపడేందుకు ఒక్క పిలుపుతో కదలి వచ్చినట్లు తెలిపారు. దగ్గరుండి బాధితులకు సహాయం చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. రెండవ రోజు విజయవాడ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ కృష్ణలంక నందు వరద ముంపు ప్రాంతాలను సందర్శించి వరదల కారణంగా కుటుంబ సభ్యుల్ని మరియు జీవనోపాధి కోల్పోయిన నిరాశ్రయులను పేరుపేరునా పలకరించి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.మా పెద్దాయన చంద్రబాబు నాయుడు అతి తొందరలోనే వరద ముంపు ప్రాంతాలు యధా స్థితిలోకి వస్తాయని తెలిపినట్లు గుర్తు చేశారు. నివాస స్థలం నుంచి వరద నీరు బయటకు వెళ్లేందుకు మార్గాలను పరిశీలించినట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై పలు సహాయక చర్యల గురించి చర్చించినట్లు అతి తొందరలోనే ముంపు ప్రాంతాలు సాధారణ స్థితికి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.

తిరుపతిలో చంద్రబాబు వివాహ దినోత్సవ వేడుకలు

తిరుపతి, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తెలుగు దేశం పార్టీ నాయకులు పాఠకం వెంకటేష్ ఆధ్వర్యంలో తిరుపతిలోని పద్మావతీ పురంలో పాస్ మనోవికాస్ మానసిక దివ్యాంగుల క్షేత్రంలో సీఎం చంద్రబాబు నాయుడు వివాహ దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాటకం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అకుంఠిత దీక్షతో స్వయం శక్తితో విద్యార్థి దశ నుండి నాయకుడిగా అంచలంచలుగా ఎదిగి మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజాసంక్షేమం కోసం మన రాష్ట్రాన్ని దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకుపోయే దిశగా తన రాజకీయ అనుభవంతో రాష్ట్రంలోని ప్రజలందరికీ నాణ్యమైన జీవితాన్ని తీసుకువచ్చే విధంగా తన కార్యచరణని రూపొందించడం ఆ దిశగా కేంద్రం నుండి ఎక్కువ మొత్తంలో రాష్ట్రానికి నిధులు తీసుకొని రావటం, మొన్న జరిగిన వరదల్లో కూడా ప్రజలకు తోడుగా 24 గంటలూ వరద నివారణకు కృషిచేసిన చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర ప్రజలందరూ రుణపడి ఉన్నారు. ముఖ్యంగా ఆయన ఆలోచనకి ఆశయానికి మేధాశక్తికి మద్దతుగా యూత్ అంతా నిలబడాలని అలాగే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కటాక్షము దివ్య ఆశీస్సులు సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు మీద ఎల్లప్పుడూ ఉండాలని తిరుపతి ప్రజల తరఫున కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగొండ బాబు, జడపల్లి చిన్ని, ఆముదాల గిరిబాబు, కోటేశ్వర్ రెడ్డి, అద్దంకి బాబు పానగం గిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

నాదర్ గుల్ లో పోషణ మాసోత్సవాలు

బాలాపూర్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): నాదర్ గుల్ గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాలలో భాగంగా నేటి సుపోషిత కిషోర బాలికలే, రేపటి శక్తివంతమైన మహిళలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కిషోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడంవల్ల రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, గూడేపు ఇంద్రసేన, డి డబ్ల్యు ఓ పద్మజ రమణ, సీడీపీఓ రేణుక, పోషణ అభియాన్ సభ్యులు యాదగిరి, శ్రీనివాస్, సూపర్వైజర్ జ్ఞాన కుమారి, సఖి, మంజుల, ప్రమీల, నాదర్ గుల్ సెక్టార్ టీచర్లు కవిత, మంజుల, మాణిక్యమ్మ, సునీతా, కల్పలత, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రుద్రమ నగర్ లో సామూహిక కుంకుమార్చన

వరంగల్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలోని రంగసాయిపేటలోని రుద్రమ నగర్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు మంగళవారం మంగళ గౌరీ సామూహిక కుంకుమార్చన సందర్భంగా దంపతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వెళిదే భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో మంగళ గౌరీ కుంకుమార్చన సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఈ కుంకుమార్చన పూజలో మహిళలు 50 మంది సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన కుంకుమ పూజలు పాల్గొని మంగళ గౌరీ అమ్మవారిని స్మరిస్తూ పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో రుద్రమ నగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట జిల్లా దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి లో అక్రమంగా ఇసుక తరలిస్తుంటే కాన్కుర్తి శివారులో దామరగిద్ద పోలీసులు దాడులు నిర్వహించి ఇసుక ట్రాక్టర్ పట్టుకోవడం జరిగింది. అట్టి ట్రాక్టర్ డ్రైవర్ ఈడిగి రాములు తండ్రి కృష్ణయ్య, క్యాతన్ పల్లి గ్రామం దామరగిద్ద మండలం అని తెలుపగా అట్టి ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ తరలించి ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు.

-నారాయణపేట, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

బోడుప్పల్ మున్సిపల్ పరిధిలో గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన వినాయక పూజలలో సినీనటి జాను, ప్రముఖ సింగర్ చంద్రశేఖర్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాడిన భక్తి పాటలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ జోషి తదితరులు పాల్గొన్నారు.

-బోడుప్పల్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

నిర్మాణం పూర్తయిన మూడు సంవత్సరాలకు ప్రారంభోత్సవం

కరీంనగర్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని ఊటూర్ గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘంఊటూర్. గ్రామం లో నాబార్డ్ నిధులతో అప్పటి మాజి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కేడీసీసీ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావుశంకుస్థాపన చేశారు. కానీ పని మొత్తం అయినా కూడా ప్రారంభించ కుండా కాలయాపన చేశారు. అధికారులు దాదాపుగా మూడు సంవత్సరాలకు నిన్నటి రోజున కేడీసీసీ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు, డి సి ఓ, చేతుల మీదుగా ప్రారంభించారు. ఇట్టి సంఘటన పై మెజారిటీ డైరెక్టర్ లు గైహజరు అయ్యారు. ఎందుకనగా గతంలో నే రెండ్డు సంవత్సరాల క్రితం నుండే ఉపయోగం లో ఉందని చైర్మన్ తెలిపారు. మల్ల ఇవ్వాల కొత్తగా ప్రారంభించుడేందని, ఊటూర్ సోసైటీ లో అధికార దుర్వినియోగం జరుగుతుందన్నారు. ఈ గోదాం పై ఎలాంటీ ఎస్టిమేషన్ లేకుండానే, నాణ్యత లేకుండానే నిర్మాణం జరిగిందని పై అధికారులకు పిర్యాదు చేశామని తెలిపారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ తిరుమలగిరి సురేందర్, తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రముఖ సంపాదకులు టి కే లక్ష్మణరావు అభినందించిన చిత్రం.

– హైదరాబాద్ సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్):

ఫామ్ ల్యాండ్ మోసాలపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్

నారాయణఖేడ్, సెప్టెంబర్ 10(నిఘా న్యూస్): నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలల్లిద్ద మండలంలో అక్రమ వెంచర్లపైన పామ్ ల్యాండ్ పైన చర్యలు తీసుకోవాలని మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ ఫామ్ లాండ్ పైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గుంటల చొప్పు నమ్ముతూ జనాలను మోసం చేస్తున్న వాటిపైన అధికారులు మటుకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అలాంటి చర్యలకు పాల్పడుతున్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. గుంటల పేరుతో పేద ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. నిజమైన రైతు వస్తే వారికి రిజిస్ట్రేషన్ చేసే పరిస్థితి లేదన్నారు. ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కు సంబంధించిన వారి దగ్గర నుండి అధికారులు మూడు వేల రూపాయల వరకు వసూలు చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య ప్రజల రిజిస్ట్రేషన్ చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. తన సొంత భూమిని కుమారుల పేర్ల చేయాలన్నా ఇబ్బంది కరంగా మారిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫార్మ్ ల్యాండ్ పైన విచారణ చేపట్టాలని కోరారు. పర్మిషన్ లేని ఫామ్ లాండ్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి పుప్పాల అశోక్ గణపతి ఆనంద్ అశోక్ సాగర్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

కోరంటి ఆసుపత్రికి సమస్యల ఫీవర్

ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కాలేరు

నల్లకుంట, సెప్టెంబర్ 10(నిఘా న్యూస్): నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ ను మంగళవారం అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు తదితర వివరాలను ఆయన వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, బ్లడ్ టెస్టింగ్ అరకొర సేవలపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కావాల్సిన మందులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా నిర్మించిన ఓపి బ్లాక్ ని సందర్శించి త్వరలో ప్రారంభోత్సవానికి తగిన చర్యలు తీసుకుంటామని, డయాగ్నొస్టిక్ సెంటర్‌కు సంబంధించి ప్రతిపాదనను చేరుస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

స్టీల్ ప్లాంట్ కార్మికుల రాస్తారోకో

విశాఖపట్నం, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): విశాఖ ఉక్కు పరిరక్షణలో భాగంగా కార్మికులు భారీ స్థాయిలో ఆందోళన నిర్వహించారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కార్మికులు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల నేతలు తరలి రావడంతో కూర్మన్నపాలెంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇప్పటికే పలువురు కార్మికులను పోలీసులు అరెస్ట్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఆందోళనకారులు నిలదీసారు.

మున్సిపాలిటీలలో...

పంచాయతీల విలీన ప్రక్రియ ప్రారంభం

పరిశీలించిన చైర్మన్లు, కమిషనర్‌లు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9(నిఘా న్యూస్): ఘట్ కేసర్, పోచారం మున్సిపాలిటీలలో ఆయా గ్రామాల విలీన ప్రక్రియ ప్రారంభమైంది. ఘట్ కేసర్ మున్సిపాలిటీలో విలీన గ్రామాలైన అవుషాపూర్, అంకుషాపూర్, మాదారం, ఎదులాబాద్, మర్పల్లిగూడ, ఘనపూర్ గ్రామాల చార్జీలను ఎంపీఓ రవికుమార్ ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని యాదవ్, కమీషనర్ సాబేర్ అలీ లకు అప్పగించగా, పోచారం మున్సిపాలిటీలో విలీనం అయిన కాచవానిసింగారం, ప్రతాపసింగారం, కొర్రెముల, చౌదరిగుడ, వెంకటాపూర్ పంచాయతీల కార్యదర్శులు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ వీరారెడ్డి సమక్షంలో కార్యదర్శులు చార్జ్ అప్పగించారు. విలీన ప్రక్రియను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి మంగళవారం మున్సిపాలిటీలలో విలీనం పక్రియను పరిశీలించారు.

గ్రామ పంచాయతీ లకు సంబంధించిన ఆస్తులు అప్పుల వివరాలు, ఇంటి పన్నులు, చిట్టా బుక్కులు, ఇండ్ల పర్మిషన్లు, జనాభా లెక్కల వివరాలు, సీసీ రోడ్లు, బీటి రోడ్లు, హాస్పిటల్లు, పాఠశాలలు , కాలేజీలు, స్మశాన వాటికలు సిబ్బంది వివరాలు తదితర అంశాలను పంచాయితీ కార్యదర్శులు మున్సిపల్ కమిషనర్ లకు అందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యా నాయక్, స్పెషల్ ఆఫీసర్ నారాయణ రావు, కమీషనర్ వీరారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు శశి కుమార్, మల్లారెడ్డి, సునీత, కవిత కౌన్సిలర్ చింతల రాజశేఖర్ ఏ ఈ మహిపాల్, శానిటరీ ఇన్ స్పెక్టర్ వాణి, నాయకులు కొంతం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, అబ్బవతిని నర్సింహ్మ, మున్సిపల్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గోవిందా... మాకు న్యాయం చేయరా..!

వీధిన పడ్డ శ్రీవారి మెట్ల వ్యాపారస్తులు

సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు పిలుపు

తిరుమల, సెప్టెంబర్ 10(నిఘా న్యూస్): శ్రీవారి మెట్ల వ్యాపారస్తుల సమస్యలపై గత 22 రోజుల నుండి నుండి నిరసన దీక్ష కొనసాగుతున్నది ఈ దీక్షకు మద్దతుగా మంగళవారం వెంకటేశ్వర స్వామి పటాన్ని చేతుల్లో పట్టుకొని వంటి నిండా మూడు నామాల వేసుకొని గోవిందా అంటూ మాకు న్యాయం చేయండి అంటూ నినదించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మద్దతు ప్రకటించడం జరిగింది, ఆయన మాట్లాడుతూ శ్రీవారి మెట్ల వ్యాపారస్తులు 31 కుటుంబాలు 20 సంవత్సరాలుగా అక్కడే ఉండి చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వారిపైనా ఇలా కిందికి దించడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు ధర్మాన్ని రక్షించండి అది మిమ్మల్ని రక్షిస్తాది అంటూ చెబుతున్న టిడిపి శ్రీవారి మెట్ల వ్యాపారస్తులు పట్ల కఠినంగా వ్యవహరించడం అనేది బాధాకరమైన విషయం. పులి సాకుతో వీరి కుటుంబాలను వీధిని పడేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించాడు. వీరు గత కొన్ని రోజుల నుండి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కాబట్టి తక్షణమే వీరికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర యుగంధర్ చిట్టిబాబు మధు రామ్మూర్తి ప్రకాష్ చిరంజీవి మల్లికార్జున పెంచలయ్య ప్రకాష్ సోను గణేష్ తదితరులు పాల్గొన్నారు.

యూట్యూబర్లు తలచుకుంటే

గద్దె దింపడం ఖాయం

- అధికారంలోకి రాగానే అన్ని మర్చిపోయావా రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి తీరుపై మండిపడ్డ హరీష్ రావు

షాద్‌నగర్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి భార్య శ్వేత రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో టిఆర్ఎస్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు లక్ష్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి జడ్చర్ల వెళుతున్న తరుణంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎన్ హెచ్ 44 హైవే పైన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు అయినటువంటి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లతో కలిసి జడ్చర్ల బయలుదేరుతున్న సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి యూట్యూబర్లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికారంలో రాకముందు ఈ యూట్యూబ్ ఛానల్ ని అడ్డం పెట్టుకొని అడ్డమైన వ్యాఖ్యలు చేసి అవాస్తవాలను వాస్తవాలు చేసింది నువ్వు కదా, ఇప్పుడు అవే యూట్యూబ్ ఛానల్ నీ అక్రమాలను, నీ మాట తప్పిన తీరును, నీ మోసలను ఎండ కట్టడానికి పనిచేస్తున్నాయని యూట్యూబ్ ఛానల్ లను తక్కువ చేసి మాట్లాడమన్నది చాలా విడ్డూరంగా ఉంది అన్నారు. రేవంత్ రెడ్డి తన అవసరమైతే ఒక తీరు అవసరమయ్యే ఒక ఇంకో తీరు అంటే ఒడ్డు దాటకముందు ఓడ మల్లన ఒడ్డు దాటక బోడ మల్లన్న తీరులో ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు.ఈ యూట్యూబ్ లను వాడుకొని గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేసి, ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు చెప్పి అధికారంలోకి వచ్చింది నువ్వు కాదా, నీ బండారాన్ని బట్టబయలు చేసిన అవినీతిని బయట పెడుతుంటే తట్టుకోలేక పోతున్నావు. మీ అక్కసును యూట్యూబర్ల మీద చూపిస్తున్నావు బిడ్డ యూట్యూబర్లు తలుచుకుంటే గద్దె దించడం పెద్ద విషయం ఏమి కాదు గుర్తుంచుకో అంటూ విమర్శించారు.

ధాబాలలో బార్ అండ్

రెసారెంటను మించిన సేవలు

ప్రభుత్వాలు మారినా, మారని దాబాల సయ్యాట

లంచాల మత్తులో ఎక్సైజ్ అధికారులు

అనపర్తి, 10 సెప్టెంబర్ (నిఘా న్యూస్): తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం లోని నాలుగు మండలాలలోనూ గత ప్రభుత్వ లోకల్ నాయకుల ఆధ్వర్యంలో దాబాల పేరుతో బార్ అండ్ రెస్టారెంట్లు జోరుగానే నడిచాయి. గత ప్రభుత్వంలో సంబంధిత అధికారులు కూడా చూసి చూడనట్టు ఎవరికి అందిన మామూలు వాళ్ళు దండుకుంటూ వదిలేసారు. అయితే ఇప్పుడు అధికారం మారింది. అధికారులు మారారు, అయినా సరే దాబాలు బార్ అండ్ రెస్టారెంట్లుగా నడుపుతున్నట్టు అనేక వార్తలు రావడంతో అధికారులు ఎలెర్ట్ అయ్యారు. ఇప్పుడు అధికారులు ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే చర్యలు తీసుకుంటూ శభాష్ అనిపించుకుంటున్నారు కనుక గతంలో డాబాల పేరుతో బార్ అండ్ రెస్టారెంట్లు నడిపిన యాజమాన్యం పని అధికారులు చూసుకుంటారని సామాన్య ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది దాబాల పేరుతో బార్ అండ్ రెస్టారెంట్లుగా చలామణి అవుతున్న వాటిపై ఒక కన్నేసి ఉంచాలని కోరుకున్నారు. ముఖ్యంగా బిక్కవోలు, పెదపూడి మండలాల్లో భారీగా దాబాలు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చాయని వాటిపై అధికారులు ఎప్పటికప్పుడు సమగ్ర విచారణ జరపాలని సామాన్య ప్రజలు కోరారు.

ఖైరతాబాద్ మహాగణపతిని మంగళవారం దర్శించుకున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్.

– హైదరాబాద్, సెప్టెంబర్ 10(నిఘా న్యూస్):

మా పాఠశాలలో జీతాలు ఇవ్వడం లేదు

అక్షర ప్లానెట్ యాజమాన్యంపై ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన ఉపాధ్యాయులు

తూప్రాన్, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపల్ లోని అక్షర ప్లానెట్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గత కొంత కాలంగా జీతాలు సరిగా ఇవ్వడం లేదని యాజమాన్యంతో మొర పెట్టుకున్న ఇవ్వక పోవడం శోచనీయం ఇందుకుగాను తూప్రాన్ ఎంఈఓ కార్యాలయంలో మా సాలరీలు మాకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ. కార్యాలయంలో వినతి పత్రాన్ని ఉపాధ్యాయులు అందజేసినారు.

అన్యాక్రాంతమైన... ఆలయ భూములను గుర్తించండి

ఆలయాల అభివృద్ధిపై దృష్టి సారించండి

ఎండోమెంట్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

పలమనేరు, సెప్టెంబర్ 10 (నిఘా న్యూస్): పలమనేరు నియోజకవర్గంలో దేవాదాయ శాఖ ఆధీనంలో గల ఆలయాలకు సంబంధించి అన్యాక్రాంతమైన భూములను వెంటనే గుర్తించి కాపాడాలని ఎండోమెంట్ అధికారులకు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సూచించారు. పలమనేరు పట్టణంలోని తన కార్యాలయంలో మంగళవారం గ్రూప్ టెంపుల్స్ ఈవో కమలాకర్ తో పాటు వారి సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. పలమనేరులోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ భూములు అన్యాక్రాంతమైనట్లు తన దృష్టికి ఫిర్యాదులు అందాయన్నారు. కాబట్టి వెంటనే ఆలయ భూములను గుర్తించి కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎక్కడెక్కడ ఆలయాలకు సంబంధించిన భూములు ఉన్నాయో ఈ సందర్భంగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆలయ ఆస్తుల ద్వారా చేకూరుతున్న ఆదాయాలతో భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు ఆలయాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా స్థానిక శివాలయంలో రూ.1.20 కోట్లతో అభివృద్ధి చేయనున్న గాలిగోపురం, కోనేరు తదితర పనులకు సంబందించిన నమూనాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆలయ సిబ్బంది భాస్కర్ రెడ్డి తో పాటు కాంట్రాక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com